epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 82 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 7 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్



- పెట్టుబడుల వెల్లువతో ఆశాజనక పరిస్థితి
- మంత్రులు, అధికారుల పనితీరే కారణం
- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి: సీఎం చంద్రబాబు
- ఇకమీదట కూడా అదే జోరు కొనసాగించాలని సూచన
- పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో బాబు

**అమరావతి :** 2025 ఏడాదిలో పెట్టుబడులు అద్భుతంగా వచ్చాయని... అదే ఉత్సాహంతో 2026లో పనిచేయాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుసూచించారు. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేశామని... అందుకే మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు, అధికారులు అద్భుతంగా పని చేశారంటూ కితాబిచ్చారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ తిరిగి వచ్చిందని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. భారీ

మిగతా 2 లో



రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ‘హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమ-ర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు.

## కాలుష్య రహిత నగరంగా
# హైదరాబాద్
### మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన

- నగరం లోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ.. మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 6 :** ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక ’క్లీన్ ఎన్విరాన్‌మెంట్’ను అందించడమే లక్ష్యంగా

మిగతా 2 లో



10 నుంచి 16 వరకు
## సంక్రాంతి సెలవులు
- తెలంగాణ ప్రభుత్వం ప్రకటన
- సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

02

## రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది ఎన్జీటీ

299 టీఎంసీలకు సంతకం చేసింది కేసీఆర్
జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం



02

## కేసీఆర్ చెప్పు ధూళికి కూడా
# సరితూగని రేవంత్

- తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్
- రేవంత్ రియల్ బ్రోకర్
- సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు.

03





04

## ఆస్పత్రిలో చేరిన సోనియా
శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక

## 50 వేల లంచం
ఏసీబీకి చిక్కిన తహసీల్దార్

2



# హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు
విచారణ 9వ తేదీకి వాయిదా

2

## టికెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి
హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు

4

# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి



- కోట తెలంగాణ వారసత్వ సంపద
- సీఎంకు కిషన్ రెడ్డి లేఖ

వివరాలు 3వ పేజీలో



నారాయణపేట జిల్లాలో
# విషాద ఘటన
## చిన్నారులను హత్య చేసి ఆత్మహత్య యత్నం

నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తండ్రి ఇద్దరు చిన్న పిల్లలను హత్య చేసి తానూ ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిన విషాద సంఘటన తీవ్రంగా కలచివేసింది.

3



# 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

## తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

### సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, జనవరి 6 :** సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

# రాజన్న ఆలయ మాజీ ప్రధానర్చకులు మృతి

## తీవ్ర సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నేత కెటిఆర్



**వేములవాడ, జనవరి 6:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు శ్రీ అప్పాల భీమాశంకర్ మృతి చెందారు. ఆయన మరణంపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సంతాపం తెలియజేశారు. రాజన్న ఆలయానికి భీమాశంకర్ చేసిన సేవలు మరువలేనివి కొనియాడారు. గతంలో తాను వేములవాడ రాజన్న ఆలయాన్ని సందర్శించినప్పుడు దగ్గరుండి పూజ కార్యక్రమాలు నిర్వహించారని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం రాజన్న భక్తులకు, వేములవాడ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. భీమాశంకర్ గారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు

**హైదరాబాద్, జనవరి 6:** ప్రముఖ నటి సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ హైకోర్టును ఆశ్రయించాడు. మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్ వేశాడు. డ్రగ్స్ కేసులో అమన్‌ప్రీత్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల విక్రేతల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసినట్లు కేసు నమోదైంది. అప్పటి నుంచి అమన్ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.

# ఏసీబీకి చిక్కిన మరో లంచావతారం

## 50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్



**కామారెడ్డి, జనవరి 6 :** కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్ ఏసీబీ వలలో చిక్కాడు. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్గా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాస్ రావుతో పాటు లంచం తీసుకోవడంతో మధ్యవర్తిగా వహించిన ప్రైవేట్ వ్యక్తి చినూరు అజయ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. మండలానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని కోరగా అందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాలయంపై మాటు వేసి తహసీల్దార్ లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' పక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత



పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

# కాలుష్య నివారణకు ఈవీ పాలసీ అమలు

మొదటి పేజీ తరువాయి

కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు.కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి.



రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు.ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది ఎన్జీటీ

## 299 టీఎంసీలకు సంతకం చేసింది కేసీఆర్

## జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం

హైదరాబాద్, జనవరి 6 : 90 శాతం పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎవరూ ఆపలేదని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యున్(ఎన్జీటీ) ఆపిందని జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కృష్ణా-గోదావరి నదీ జలాల కేటాయింపులపై వెదిరే శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2014 నుంచి 2024 వరకు తెలంగాణ లిఫ్ట్ చేసిన నీటి కన్నా ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి హైడ్రాలిక్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేవు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపింది. సరైన వివరాలు ఇవ్వకపోవడంతో కేంద్రం తిప్పి పంపింది. ఇవ్వాల్సిన.. లీగల్, టెక్నికల్ డేటా ఇస్తే 45 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతి వస్తుంది. మిగతా 45 టీఎంసీల కోసం ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదిస్తే అనుమతులు వస్తాయి. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు ఇచ్చింది.. కానీ, నీటి కేటాయింపులు మాత్రం చేయలేదు. ఆ తరువాత కేసీఆర్ 299 టీఎంసీలకు సంతకం చేసి.. తెలంగాణకు వచ్చిన అవకాశాన్ని కోల్పోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధిలేదు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. దీనికి కేసీఆర్ ఏం సమాధానం చెబుతారు. కేఆర్ఎంబీ కొత్తగా నీటి కేటాయింపులు చేయదు' అని పేర్కొన్నారు.

# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

## అసెంబ్లీలో చర్చించి సరిచేస్తామన్న పొంగులేటి



**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

## కోట తెలంగాణ వారసత్వ సంపద

## సీఎంకు కిషన్ రెడ్డి లేఖ



న్యూఢిల్లీ, జనవరి 6: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు.దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ం÷ూఎ) పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ ం÷ూఎ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ం÷ూఎ అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# కేసీఆర్ చెప్పు ధూళికి సరితూగని రేవంత్



- తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్
- రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్
- సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

**జనగామ, జనవరి 6:** సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితెనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్దాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్గ ÷రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అవసరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కేసీఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి

### అది గౌరవ సభ కాదు.. కౌరవ సభ

### అసెంబ్లీ తీరుపై మండిపడ్డ కేటీఆర్

అసెంబ్లీ నడుస్తున్న తీరుపై కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ గౌరవ సభ కాదని.. కౌరవ సభ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ బూతుల సభగా మారిందని మండిపడ్డారు. మంగళవారం జనగామలో పర్యటించిన కేటీఆర్.. రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన రాహుల్ గాంధీని ఉరితీయాలని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. 'కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని.. అలుగుడు గులుగుడు ఉంటది, సర్దుకుపోవాలన్నారు. లేదంటే.. కాంగ్రెస్ వాళ్లకు సందు దొరుకుతది' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా ఇచ్చిన హామీలన్నింటినీ మర్చిపోయారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్ రెడ్డి అన్న కామెంట్స్‌ని ప్రస్తావించిన కేటీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణను తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీయాలా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రైతుల అవస్థలను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. యాప్‌లో యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

# సింగరేణి భూ సేకరణ వ్యవహారం

- ఇండ్ల కూల్చివేతపై మండిపడ్డ గ్రామస్థులు
- ఆందోళనకు దిగడంతో ట్రాఫిక్ జామ్



**పెద్దపల్లి, జనవరి 6:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామగుండం 3 ఏరియా ఓసీపీ 2 విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం భూసేకరణ పనులను ప్రారంభించడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా.. ఎలాంటి నోటీసులు జారీచేయకుండానే ఇండ్లను కూల్చివేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొద్దిరోజుల క్రితమే బుధవారంపేటలో ఉన్న పాత నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులు, కొత్తగా వెలిసిన ఇండ్లకు అనుమతి ఇవ్వకుండా ఆదేశాలిచ్చారు. బుధవారంపేట గ్రామాన్ని పూర్తిగా సింగరేణి సేకరించాలని, లేదంటే పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించినా కొద్ది రోజులుగా ఆ గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో మంగళవారం రామగిరి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సింగరేణి అధికారుల సమక్షంలో అక్రమ కట్టడాలనే నెపంతో బుధవారంపేటలోని పలువురు బాధితుల ఇండ్లను కూల్చివేశారు. 'అయితే ఈ కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఆ ఇండ్ల వద్ద ఎవరులేని సమయంలోనే అధికారులు యంత్రాలతో ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు వాపోయారు. దాంతో ఆగ్రహించిన బుధవారంపేట గ్రామస్తులు మంథని?పెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సొంత పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకుంటే ఎలా అక్రమమవుతాయి? నోటీసులు లేకుండా కూల్చివేతకు ఎవరు అనుమతి ఇచ్చారు?' అంటూ బాధితులు అధికారులను ప్రశ్నించారు.'జిల్లా కలెక్టర్ స్వయంగా అక్కడే ఉండి కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపిస్తూ, కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేవరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. ధర్నా కారణంగా మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న గోదావరిఖని వన్, టూ టౌన్ సీఐలు, ఎస్సైలు శ్రీనివాస్, దివ్యతోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు. అయినప్పటికీ బాధితులు తమ ఆందోళనను విరమించేందుకు ససేమిరా అన్నారు.దనంతరం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను శాంతింపజేస్తూ సానుకూలంగా చర్చలు జరిపారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. అయితే నోటీసులు లేకుండా, బాధితులకు సమాచారం ఇవ్వకుండా జరిగిన కూల్చివేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస గౌడ్



**మహబూబ్‌నగర్, జనవరి 6:** ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప రైతులను ఆదుకోలేదని విమర్శించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వట్టెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో రెండు ట్రిబ్యునల్‌లు ఏర్పాటైనా పాలమూరును పట్టించుకోలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు జూరాల ఆయకట్టుకు క్రాప్ హాలీడే ఇచ్చారని తెలిపారు. ఈ జూరాల నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. ఇదేం ప్రభుత్వం? అసలు నీళ్ల మీద సోయి ఉందా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తట్టెడు మన్ను తీయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పాలమూరును సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. రాజకీయ కోణంలో చూడకుండా పాలమూరు బాగు చేయాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ 45 టీఎంసీలకు ఒప్పుకోమని తెలిపారు. మా పాలమూరు జిల్లాకు కేటాయించిన నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మీరిచ్చిన నీళ్ల కంటే డబుల్ నీళ్లను కేటాయించుకుంటామని తెలిపారు.



# నారాయణపేట జిల్లాలో విషాదం

### చిన్నారులను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నం

**నారాయణపేట, జనవరి 6:** నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తండ్రి ఇద్దరు చిన్న పిల్లలను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నాని కి పాల్పడిన విషాద సంఘటన తీవ్రంగా కలచివేసింది. తీలేరు గ్రామానికి చెందిన శివరాం తన ఇద్దరు పిల్లలు రిత్విక (8), చైతన్య (5)లను కోయిల్ సాగర్ కెనాల్‌లోకి తోసివేసి హత్య చేశాడు. కెనాల్‌లో పడిన ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం శివరాం కూడా ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణలో శివరాం కొన్నేళ్లుగా భార్యతో దూరంగా ఉంటూ మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సమస్యలే ఈ ఘోరానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఇద్దరు చిన్నారుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య కాపురానికి రావడం లేదనే కోపంతో పిల్లలు రితిక (9), కుమారుడు చైతన్య (6)ను తండ్రి శివరాములు ఉరితీసి హత్య చేశాడు. అనంతరం యాపల్ చెరువులో వారి మృతదేహాలను పడేసి.. విద్యుత్ తీగలు పట్టుకుని చనిపోయేందుకు యత్నించి విఫలమయ్యాడు. ఆ తర్వాత పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. శివరాములును స్థానికులు మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు

### దానం, కడియం లాంటి వారే చేరారు

### తనకు మంత్రి పది ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం

### మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి




**హైదరాబాద్, జనవరి 6:** ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మార్చొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూషన్ అయ్యేదన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం: జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జనవరి 6:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పార్టీ కేడర్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో స్థానిక, సదాశివపేట మున్సిపల్ ఎన్నికల సమావేశాన్ని జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవద్దని కేడర్‌కు స్పష్టం చేశారు. భవిష్యత్ ఎమ్మెల్యే అభ్యర్థి నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావద్దన్నారు. తాను ప్రచారానికి రాకున్నా.. ఈ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు నమ్ముతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మీ గెలుపు కోసం చేసే వాగ్దానాలన్నీ తానే తీరుస్తానంటూ కేడర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. తన జీవితంలో మొత్తం పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకుని తానెప్పుడు రాజకీయం చేయలేదని చెప్పారు.అధికారంలో ఉన్నామని.. పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవాలని చూడవద్దని పార్టీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.



సంపాదకీయం

# రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ?

రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయడమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబుర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్తూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

# వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

- మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా



**కారకాస్, జనవరి 6:** వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్ల కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్‌హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷-లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పు చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

శ్వాసకోశ సంబంధ సమస్యలతో చేరిక



**న్యూఢిల్లీ, జనవరి 6:** కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్



**హైదరాబాద్, జనవరి 6:** ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు. 12 ప్లాట్లు, 4 లగ్జరీ కార్లు, నగదు, బంగారం, షేర్లను సీజ్ చేసినట్లు వివరించారు.


# హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

10 కిలోల గంజాయిని స్వాధీనం

**హైదరాబాద్, జనవరి 6:** డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చర్యలు చేపడుతున్నప్పటికీ తరచూ ఎక్కడో ఒకచోట డ్రగ్స్ కలకలం రేపుతూనే ఉన్నాయి. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ హైదరాబాద్ లో డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. హైదరాబాద్ లో ఈగల్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నేచర్ క్యూర్ హాస్పిటల్ రైల్వే స్టేషన్ దగ్గర రూ. ఐదు లక్షల విలువజేసే 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రగ్స్ సప్లై చేస్తున్న మైనర్ ను అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న మైనర్ బాలుడు ముంబై డ్రగ్ సిండికేటర్లకు డ్రగ్ ట్రాన్స్పోర్టర్ గా పని చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. ఆర్థికంగా బలహీనుడైన బాలుడిని వినియోగించుకొని ముంబై ముఠా డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు మైనర్ ను అదుపులోకి తీసుకున్నారు. 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని మైనర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు. ఆఖా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. పరారీలో ఉన్న ముంబై డ్రగ్ సరఫరాదారుల కోసం ఈగల్ టీం గాలింపు చేపట్టింది .

# టికెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు



**హైదరాబాద్, జనవరి 6 :** సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి పలు తెలుగు చిత్రాలు. ముఖ్యంగా అగ్ర కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. టికెట్ ధరలు పెంచకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరపు న్యాయవాదులు కోరగా, అందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు 'ది రాజాసాబ్' చిత్ర బృందం ఇప్పటికే టికెట్ ధరల పెంపు విషయమై హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (పన్నులతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి).. 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. కోర్టు ఇచ్చే ఆదేశాలననుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

# టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్

మొదటి పేజీ తరువాయి

పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయని సీఎం అన్నారు. ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.. విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశామన్నారు. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించామని సీఎం వెల్లడించారు. రూ. 4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించామన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయని సీఎం తెలిపారు. విద్యుత్ రంగంతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయన్నారు. దావోస్



సదస్సుకు వెళ్లామని.. ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగామని అన్నారు. అలాగే విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగామని సీఎం తెలిపారు. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని తెలిపారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుందని... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలని సూచించారు.

# పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**అమరావతి :** తిరుమలలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై మంగళవారం హైకోర్టులో విచారణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు జనవరి 8 వాయిదా వేసింది. కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్ఐ లక్ష్మీ రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్‌కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కుంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఏపీలో 14 కొత్త ప్రాజెక్టులు.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎస్ఐపీబీ

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 14వ ఎస్ఐపీబీ సమావేశం
- రాష్ట్రంలో రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు ఆమోదం
- కొత్త పరిశ్రమల ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఇంధనం, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశంలో భారీ పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో మొత్తం రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటి ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

**ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలివే...**

- ఆర్ణ కోస్టల్ రిసార్ట్స్-బాపట్ల జిల్లా-రూ. 187.58 కోట్లు-250 ఉద్యోగాలు
- సైవెన్, యూనిఫై కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 183.87 కోట్లు-196 ఉద్యోగాలు
- శుభం, ఇంద్రనీర్ కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 64.44 కోట్లు-100 ఉద్యోగాలు
- ఇస్కాన్-సత్యసాయి జిల్లా- రూ. 425.20 కోట్లు-1035 ఉద్యోగాలు
- సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్-అనంతపురం జిల్లా -రూ. 200.82 కోట్లు-245 ఉద్యోగాలు
- నవ ఫుడ్ సెంటర్-తిరుపతి జిల్లా- రూ. 44.42 కోట్లు-500 ఉద్యోగాలు
- వెబ్ సోల్ రెన్యూవబుల్-నాయుడుపేట-రూ. 3538 కోట్లు-1980 ఉద్యోగాలు
- టాటా పవర్-నెల్లూరు జిల్లా-రూ. 6675 కోట్లు-1000 ఉద్యోగాలు
- రామ్ కో సిమెంట్స్- నంద్యాల జిల్లా-రూ. 1500 కోట్లు-300 ఉద్యోగాలు
- షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ -కడప జిల్లా-రూ. 5571 కోట్లు-5000 ఉద్యోగాలు
- ఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్-తిరుపతి జిల్లా-రూ. 578 కోట్లు-382 ఉద్యోగాలు
- పయనీర్ క్లీన్ యాంప్స్-చిత్తూరు జిల్లా-రూ. 159 కోట్లు-600 ఉద్యోగాలు
- రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్ -విజయనగరం జిల్లా-రూ. 234 కోట్లు-165 ఉద్యోగాలు
- రిలయెన్స్ కన్స్యూమర్స్-అనకాపల్లి జిల్లా- రూ. 30 కోట్లు.

# రాయలసీమకు అసలు ద్రోహి చంద్రబాబే

మొదటి పేజీ తరువాయి

అయ్యిందని వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.. ప్రాజెక్టుల విషయంలో క్యూసెక్కులు, టీఎంసీలకు మధ్య కనీస తేడా సైతం తెలియని వ్యక్తి మంత్రి నిమ్మల రామనాయుడని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి రాయలసీమ ఎత్తిపోతల పథకం విలువ ఏలా తెలుస్తుందని ప్రశ్నించారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ లిఫ్టుతో ఎన్ని జీవితాలు ముడిపడి ఉన్నాయన్న విషయం మంత్రికి ఏం తెలుసని ప్రశ్నించారు. రాయలసీమను ఎడారిగా మార్చబోతే దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ తెచ్చి ఊపిరి పోశారన్నారు. అప్పట్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోతిరెడ్డిపాడును అడ్డుకునేందుకు ప్రయత్నించారని చంద్రబాబు ప్రభుత్వానికి రాయలసీమ మీద ఎందుకంత కోపమో తెలియదన్నారు. చంద్రబాబే రాయలసీమకు మరణ శాసనం రాశారని తెలిపారు. 1995లో ఆల్మట్టి డ్యాం నిర్మాణాన్ని ఆపలేదు. అప్పటినుంచే చంద్రబాబు రాయలసీమ విషయంలో కుట్రలు జరుపుతున్నారని తెలిపారు. ఇప్పుడు రాయలసీమ లిఫ్టుపై చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అక్కడి ప్రజలు సహించరన్నారు. ఆల్మట్టి నుండి జూరాలకు నీరు వచ్చేసరికే వాటిని పక్క రాష్ట్రాలు దోచేస్తున్నాయి. శ్రీశైలంలో 800 అడుగులకు నీరు రాకముందే తెలంగాణకు జలాలు వెళుతున్నాయి. ఇక వీటన్నిటిని దాటి ఇక రాయలసీమకు నీరు ఏప్పుడు వస్తుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టులో కనీసం డేడ్ స్టోరేజీ వాటర్ కూడా ఉండడం లేదు. చంద్రబాబు నిర్లక్ష్యం వలనే రాష్ట్రంలోని ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. బ్రహ్మం సాగర్, గండికోట ప్రాజెక్టులను మాజీ సీఎం జగన్ పూర్తి చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయలసీమకు చేసిందేంటని ప్రశ్నించారు. మంత్రి నిమ్మలతో చంద్రబాబు మాట్లాడించిన మాటలను వెంటనే వెనక్కు తీసుకోవాలని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సంవత్సరంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబుపై ఒత్తిడి చేసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై పనిచేసే కార్యక్రమాల్ని ఆపించించానని తెలిపారని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.. గతంలో చంద్రబాబు ఎన్నోసార్లు విభిన్న కారణాలతో పనులను నిలిపివేశారని ఒకసారి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేకపోవడంతో ఆపామని, మరలా ఇతర కారణాలు చెప్పారని విమర్శించారు. అలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును కూడా తిరస్కరించడం గురించి, అలాగే ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం స్టోరేజ్ స్థాయిని రెండింతలు పెంచుతున్న విషయం పై ఏపీ ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా లేకపోవడం పై కూడా ప్రశ్నించారు . గత 20 సంవత్సరాల్లో కేవలం నాలుగు సంవత్సరాలకే మాత్రమే నీటి విడుదలను ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. అనేక సంవత్సరాలుగా నీటి సమస్యతో కష్టపడుతున్న రాయలసీమ ప్రజలకు నీటి ఇబ్బంది ఇంకా కొనసాగుతోందని అతడు అభిప్రాయపడ్డారు. అయితే, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంపు వల్ల అనేక ప్రాజెక్టులకు నీళ్లు రావడంలో మార్పులు చూపితే కూడా నిజానికి నీటి విడుదల విషయంలో సరైన సమాధానాలు లేవని వ్యాఖ్యానించారు. ఇక, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడానికి 881 అడుగులు కావాలన్నారు.. కానీ, ఆ స్థాయికి నీటిని నిలుపకపోవడం వల్ల ఇబ్బందులు కొనసాగుతుండటాన్ని శ్రీకాంత్ ప్రశ్నించారు. అంతేకాదు, నారాయణపూర్, జూరాల నిండిన తర్వాతే శ్రీశైలం నీళ్లు రావాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోలేదన్న అనుమానం వ్యక్తం చేశారు. నీటి హక్కులు, ప్రాజెక్టులను అమలు చేసే విధానంలో సమ సమానత్వం లేదు అని, దిగువ రాష్ట్రాలకు ఎక్కువ హక్కులు ఉన్నట్టు భావిస్తున్నామని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. వైఎస్ఆర్, జగన్ ప్రభుత్వం తొలగించిన ప్రాజెక్టులు, నీటి పంపిణీ సముచితంగా జరగడం లేదని విమర్శించారు. మీరు వాదించే అంశాలను బట్టి మీరు చెబుతున్నది సరైనదేనా? అన్న ప్రశ్నను నేరుగా చంద్రబాబుకే వేశారు.. అయితే, ఎగువ ప్రాజెక్టులపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

# రాయలసీమ ఎత్తిపోతలను పరిశీలించిన వైఎస్సార్‌సీపీ నేతలు



**నంద్యాల :** రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు సందర్శించారు. మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, కల్పలతరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, సమన్వయ కర్త దారా సుధీర్ పరిశీలించారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అంటూ వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలను సస్యశ్యామలం చేయాలనేది వైఎస్ జగన్ కల.. 2020లో రాయలసీమ ఎత్తిపోతలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. రూ.3,207 కోట్ల వ్యయంతో వైఎస్ జగన్ రాయలసీమ ప్రాజెక్టును చేపట్టారు. చీకటి ఒప్పందం చేసుకునే చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టును వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

మొదటి పేజీ తరువాయి

తాత్కాలిక కాలువను రూపొందించడానికి పనులు చేపట్టినట్లు తెలిపింది. అందుకోసం సమగ్ర బ్లో అవుట్ నియంత్రణ ప్రణాళికను ఖరారు చేసినట్లు పేర్కొంది. అగ్నికీలల తీవ్రతను తగ్గించేందుకు నిపుణుల బృందం పని చేస్తోందని తెలిపింది. 600 మీటర్ల వ్యాసార్థంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి గాలి నాణ్యత, శబ్ద స్థాయిలను బృందం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని ఓఎన్‌జీసీ వెల్లడించింది. ఇంకోవైపు ఈ మంటలను గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమండ్రి, నర్సాపురంలోని ఓఎన్‌జీసీ బృందాలు రంగంలోకి దిగాయి. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు తమ వంతు ప్రయత్నాలను ఓఎన్‌జీసీ బృందం ముమ్మరం చేసింది. ఎగసిపడుతున్న అగ్నికీలలు కొంత మేర తగ్గాయని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లోఔట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాతే.. ఈ ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులనే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. బ్లోఅవుట్ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఓఎన్జీసీ టెక్నికల్ డైరెక్టర్ విక్రమ్ సక్సేనా సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బ్లోఅవుట్ కట్టడి చర్యలు, భద్రతా పరిస్థితులపై స్పష్టత ఇచ్చారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కోనసీమలోని గ్యాస్ బ్లోఅవుట్ మరో ఐదు రోజులు పాటు కొనసాగే అవకాశం ఉందన్నారు. అయితే ఇప్పటికే 95 శాతం బ్లోఅవుట్‌ను విజయవంతంగా కట్టడి చేశామని, మిగిలిన గ్యాస్‌ను క్యాపింగ్ చేసేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు..అయితే, బ్లోఅవుట్ కొనసాగినా ఎలాంటి ప్రాణహాని, ప్రమాదం ఉండదని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని విక్రమ్ సక్సేనా తెలిపారు. గ్యాస్ లీక్ ప్రాంతంలో ప్రస్తుతం వాటర్ అంబ్రెల్లా భద్రతా విధానం అమలు చేస్తున్నామని, ఐదు వైపులా నిరంతరం నీరు చిమ్ముతూ మంటలు చెలరేగకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భూభాగంలో మిగిలిన గ్యాస్‌ను పూర్తిగా నియంత్రించేందుకు రోజుకు అనేక టెక్నికల్ పరిశీలనలు, నిపుణుల సూచనలతో క్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇక, ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఒక్క ప్రాణి కూడా ప్రమాదానికి గురికాలేదని అధికారులు ధృవీకరించారు. బ్లోఅవుట్ కారణంగా కాలిపోయిన కొబ్బరి చెట్లు, దెబ్బతిన్న పంట భూములకు ప్రభుత్వ



నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, మరో ఏడు రోజులు పాటు ఐదు వైపులా నీటిని చిమ్మే రక్షణ చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బ్లోఅవుట్ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు జిల్లా యంత్రాంగం, ఓఎన్జీసీ నిపుణులు, కేంద్ర,రాష్ట్ర విభాగాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తాయని వెల్లడించారు. ప్రస్తుతం 95శాతం కట్టడి కావడంతో ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గిందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు అధికారులు..

## బ్లో ఔట్‌పై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**అమరావతి :** బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ బ్లో అవుట్ ప్రమాదంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. బ్లో అవుట్ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు వివరించారు. గ్యాస్ లీక్‌ను అరికట్టేందుకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను సీఎస్ విజయానంద్, హోంమంత్రి అనిత, పోలీసు ఉన్నతాధికారులు, సీఎంవో సహా ఇతర అధికారులు వివరించారు. ప్రమాద స్థలంలో ప్రస్తుత పరిస్థితి, ప్రజల రక్షణకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ఆయా గ్రామాల ప్రజలకు అందుతున్న సహాయ చర్యలపైనా అధికారులతో సీఎం మాట్లాడారు. ఇలాంటి ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతారని... వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితిని వివరించి అండగా నిలవాలని సూచించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఇళ్లు, ఊళ్లు వదలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని చెప్పారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి, ఇతరత్రా నష్టం జరిగిన వారికి నష్టపరహారం అందించే చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందించాలని సూచనలు చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి తరహా ఘటనలు తలెత్తకుండా ఓఎన్‌జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశ నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జనవరి6 : ( సమయం న్యూస్ ) :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి_మెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిప్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## మా బస్తీ లో డ్రైన్ సమస్యను తీర్చండి

● వార్డ్ నెంబర్ 6, వాసుల మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డికి విజ్ఞప్తి

● అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలి-ఎస్ గోపాల్



**తాండూర్,మున్సిపల్,జనవరి,06(సమయం న్యూస్) :** తాండూర్ పట్టణంలోని ఇంద్రానగర్ వార్డ్ నెంబర్ 6 లో డ్రైన్ ల సమస్యతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వార్డ్ నెంబర్ 6 యువకులు గోపాల్ అధ్వర్యంలో మంగళవారం తాండూర్ మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డ్రైన్ సమస్య తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు వెంటనే అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో 6నెంబర్ వార్డ్ వాసులు ఎస్ గోపాల్, ఎండీ సమి, ప్రవీణ్ కుమార్,నరేష్,హరీష్, అజర్, తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జనవరి 6:( సమయం న్యూస్ ) :** జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లుతెలిపారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం,పజిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలోహాపేర్కొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్



**నారాయణపేట, జనవరి,06(సమయం న్యూస్) :** నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఈరోజు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ (ఐపిఎస్) ను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# హీమాన్..షోమాన్

● జాదూ ప్రపంచపు సూపర్ స్టార్
● జాదూగర్ సికందర్
● 15 వేలకు పైగా ప్రదర్శనలు
● తొలిసారిగా ఖమ్మంలో మ్యాజిక్
● ( సమయం ఇంటర్వ్యూలో ...)



**ఖమ్మం జనవరి 6 : ( సమయం న్యూస్ ) :** భారతదేశంలో వేళ్ళ మీద లెక్కించ దగ్గ ప్రముఖ ఇంద్రజాలికులలో జాదూగర్ సికిందర్ ఒకరు. అనేకమంది ప్రముఖ ఇంద్ర జాలికులలో లేనిహీమాన్... షో మాన్.. సూపర్ స్టార్ వంటి కితాబులు అతడికే సొంతం. సమకాలిక మెజీషియన్లలో అతడికి ప్రత్యేకత కలిగించే అంశం అత్యంత వేగవంతమైన ప్రదర్శన, హాస్యం, వినోదం, విజ్ఞానం ,వేగవంతం ,అత్యంత ఉత్కంఠత భరితం అతని మేజిక్ మాయాజాలం. సమకాలిక జాదూగర్ ఆనంద్, జాదూగర్ ఓపీ శర్మ ల మేజిక్ షో లు రంగరిస్తే ... జాదూగర్ సికందర్ మ్యాజిక్ . ఇప్పటికే 15 వేలకు పైగా మేజిక్ ప్రదర్శనలు నిర్వహించిన జాదూగర్ సికందర్ ఇటీవలనే తొలిసారిగా దక్షణ భారత దేశంలో ప్రదర్శనలు ఇస్తున్నారు. దక్షణ భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్ మహానగరంలో మ్యాజిక్ ప్రదర్శనలు ఇచ్చిన ఆయన అనంతరం హనుమకొండ తదనంతరం ఖమ్మం జిల్లాకు విచ్చేశారు. ఈ సంవత్సరం ( 2026 ) జనవరి ఒకటవ తేదీ నుండి నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం లోఆయన మేజిక్ ప్రదర్శనలు ఇస్తున్నారు .ఈ సందర్భంగా జాదూగర్ సికందర్ ,ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయం ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో.... అనేక వివరాలను తెలిపారు. ఆయన మాటలలోనే...భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో 1986 సంవత్సరం డిసెంబర్ 12వ తేదీన మాధురి దేవి , శ్రీరామ్ నరేష్ యాదవ్ దంపతులకు జాదూగర్ సికిందర్ జన్మించారు. తన చిన్నతనంలో ఆనాడు దూరదర్శన్ లోసీరియల్ గా వచ్చే మహాభారతం , శక్తిమాన్ వంటి వాటితో ప్రభావితమై మేజిక్ వైపు తన అడుగులు వేశారు.ఎంఏ చదివిన కూడా జాదూగర్ సికందర్ గా ఉండటానికే నిర్ణయించుకుని ప్రొఫెషనల్ మెజీషియన్ గా మారారు. తన సమకాలిక జాదూగర్ ఆనంద్, జాదూగర్ ఓపీ శర్మ ల ప్రభావం ఉన్నప్పటికీ వారికి భిన్నంగా ... అత్యంత వేగవంతంగా , ప్రేక్షకులుసంభ్రమం , విస్మయం చెందేలా నూతన ఆవిష్కరణలతో జాదు ప్రపంచంలో... మరో జాదును ఆవిష్కరించడం లో జాదూగర్ సికందర్ సూపర్ స్టార్ అయ్యారు. చిన్న వయసు , అందగాడు , వేగవంత చర్యలు ఆబాల గోపాలానికి ఆకట్టుకునే ప్రదర్శనలు .... ఆయనకు ప్రేక్షకుల నుండి హీమాన్...షోమాన్ ప్రశంసల మకుటాలు లభించాయి . పలు సంస్థల నుండి అనేక పురస్కారాలు వరించాయి. ముఖ్యంగా ఇండియన్ మీడియా సర్కిల్ నుండి జాదు మహారాజ్ అనే బిరుదును ప్రధానం చేయబడింది. మరెన్నో గౌరవ డాక్టరేట్లు ఆయన మెడలో హారాలుగా వాలాయి. 14 ఏళ్ల సాధన , 15 వేలకు పైగా ప్రదర్శనలు , 50 మంది సభ్యులతో ప్రయాణం ... జాదూగర్ సికందర్ ప్రస్థానం , ప్రస్తుతం ఇంద్ర జాలిక ప్రపంచంలో భారతీయ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినది. జాదూగర్ సికందర్ సమకాలికులం గా మనం ఉండటం మన అదృష్టం. ఇలాంటి అభిప్రాయాలు , ప్రశంసలు పలువురి నుండి జాలువారుతుండటం అతిశయోక్తిగా కనిపించవచ్చు కానీ.... ఇది... నిజం. తెలంగాణ అనంతరం ఆంధ్ర రాయలసీమలలో జాదూగర్ సికందర్ మేజిక్ ప్రదర్శనలు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి

# అంతర్ జిల్లా కేబుల్ దొంగల ముఠా అరెస్ట్

### - 12 కేసులు ఛేదింపు
### రూ.2.80 లక్షల సొత్తు స్వాధీనం



**రాయపోల్, జనవరి 6:** సిద్ధిపేట,మెదక్,మేడ్చల్ జిల్లాల్లో జరిగిన 12 వరుస కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడిన అంతర్ జిల్లా దొంగల ముఠాకు చెందిన 7 మందిని అదుపులోకి తీసుకున్నట్లు గజ్వేల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నర్సింహులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రం రాయపోల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సిద్ధిపేట జిల్లా పరిధిలోని కుకునూర్‌పల్లి (4), రాయపోల్ (4), తొగుట (2) పోలీస్ స్టేషన్లలో మొత్తం 10 కేసులు, మెదక్ జిల్లా చేగుంటలో 1 కేసు, మేడ్చల్ జిల్లా షామీర్‌పేటలో 1 కేసు నమోదైనట్లు తెలిపారు.ఈ కేసుల్లో అరెస్ట్ అయిన నిందితులు పిట్ల ధనుష్ (20),విరణగర్,రాయ పోల్ మండలం, సత్తు వంశీ (22),గజ్వేల్, మొహమ్మద్ ఇర్ఫాన్ (19), రాంసాగర్,రాయపోల్. మండలం, దూదేకుల సల్మాన్ ఖాన్ (19),అక్కారం,గజ్వేల్ మండలం. ఓంక మహిపాల్ (21),వీరణగర్,రాయపోల్ మండలం కాగా, దొంగ సొత్తు కొనుగోలు చేసిన వారిగా మల్లేషం, మల్లప్ప,బీరప్ప లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరో నిందితుడు చిల్లప్ప పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.వారు కర్నాటక రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారు.నిందితులు రైతుల వ్యవసాయ భూముల్లోని బోర్ మోటార్ కేబుల్ వైర్లను రాత్రివేళ కటింగ్ ప్లైయర్లతో కట్ చేసి,నిర్మానుష్య ప్రాంతాల్లో కాల్చి కాపర్ వైర్‌ను వేరు చేసి స్క్రాప్ షాపులకు విక్రయించినట్లు విచారణలో తేలిందన్నారు.అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులోని గుర్రలసోఫా వద్ద వాహన తనిఖీల్లో నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.70 వేల విలువ గల 90 కిలోల కాపర్ వైర్ తో పాటు దొంగతనాలకు ఉపయోగించిన మూడు ద్విచక్ర వాహనాలు (రూ.2,10,000/-) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం స్వాధీన సొత్తు విలువ రూ.2.80 లక్షలు ఉంటుందన్నారు.సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఎస్.ఎం. విజయ్ కుమార్ ఐపీఎస్ పర్యవేక్షణలో,గజ్వేల్ ఏసీపీ నర్సింహులు,తొగుట సీఐ ఎస్.కే.లతీఫ్,రాయపోల్ ఎస్సై మానస ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించబోము

● రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య
● సజ్జాపూర్ ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి, జనవరి 6:( సమయం న్యూస్).:** ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల బ్యాగరి రాములు ఇంటి కూల్చివేత ఘటనపై గత నెలలో బాధిత కుటుంబాన్ని కలిసి సంఘటనపై సమగ్ర విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం సజ్జాపూర్ గ్రామానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ బాధితుడు బ్యాగరి రాములుకు రూ.25,000 పరిహార చెక్కును అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ బక్కి వెంకయ్యమాట్లాడుతూ బాధితుడికి పరిహారం అందజేయడానికే తాను వచ్చానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, బాధితులకు అండగా నిలవకుండా దాడి చేసిన వారి వైపు నిలవడం సరికాదని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని చెడగొట్టే చర్యలను సహించబోమని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, ఆర్డీవో దేవుజా, సాంఘిక సంక్షమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ సుప్రియ, పోలీస్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య



**సంగారెడ్డి, జనవరి 6( సమయం న్యూస్).:** రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంబంధిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమ-ర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని హెచ్చరించారు.నోడల్ అధికారులు మరోసారి తమకు కేటాయించిన బాధ్యతలను పునఃసమీక్షించుకుని, ఎన్నికల నియమ నిబంధనలను క్షణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, చిన్న తప్పిదం కూడా జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల సంక్షమం కోసం

● శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సేవా దృక్పథం అభినందనీయం

● పేద విద్యార్థులకు చలి నుండి రక్షణగా 200 బ్లాంకెట్స్ అందజేత

● మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలానీ సేవలను కొనియాడిన కలెక్టర్



**మెదక్ జనవరి6( సమయం న్యూస్) :** పేద విద్యార్థుల సంక్షమం కోసం చలి నుండి రక్షణగా విద్యార్థులకు ఉపయోగపడే బ్లాంకెట్స్ అందించి తోడ్పాటు అందించిన శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్క్స్ (ఫ్యాక్టరీచిన్నాశివనూర్ గ్రామం, చేగుంట మండలం, మెదక్ జిల్లా - వారి సేవలు అభినందనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిఎం ఇండస్ట్రీ జి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలాని, 200 బ్లాంకెట్స్ అందించారు. కలెక్టర్ మాట్లా డుతూ పేద విద్యార్థుల సంక్షమానికి వారికి ఉపయోగపడే చలి రక్షణగా బ్లాంకెట్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు వచ్చి బ్లాంకెట్స్ అందించినట్లయితే వెంటనే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు,వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ జిఎం లక్ష్మనారాయణ, మేనేజర్ జంగయ్య, పాల్గొన్నారు.

# చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

● విక్రయించినా,నిల్వ ఉంచినా క్రిమినల్ కేసులు

● భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**భద్రాచలం జనవరి6( సమయం న్యూస్).:** సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు, వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.పక్షుల స్వేచ్ఛకు,అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ,అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదన్నారు.చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందని తెలిపారు.ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ, విక్రయం,నిల్వ,వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించడం జరిగిందని సూచించారు.ఈ నిషేధాన్ని




కఠినంగా అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారి ఆదేశాలతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినామని తెలిపారు.భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అన్ని గాలి పటాల విక్రయ కేంద్రాలు,చిన్న కిరాణా దుకాణాలు,అనుమానిత గోదాములపై జజూ మరియు స్థానిక పోలీసులతో సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని అన్నారు.కేవలం విక్రయదారులే కాకుండా,ఇతర రాష్ట్రాల నుంచి భద్రాచలానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు,పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని,వారి ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏజెన్సీ యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.చైనీస్ మాంజాలో ప్లాస్టిక్,ఇతర సింథటిక్ పదార్థాలతో పాటు గాజు పెంకుల మిశ్రమం పూతగా ఉంటుందని,దీని వల్ల ద్విచక్ర వాహనదారుల మెడలు తెగిపోవడంతో పాటు,పిల్లల వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.అంతేకాకుండా,ఇందులో ఉండే మెటాలిక్ పదార్థాల వల్ల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టి పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.పట్టణ పౌరులు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ,ఏఎస్పీ కార్యాలయ ఫోన్ నంబరు 8712682104 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు.

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే



**కోస్గి మున్సిపల్, జనవరి,06(సమయం న్యూస్) :** కోస్గి మున్సిపాల్ కేంద్రంలోని 9,14 వార్డులకు చెందిన పలువురు మండల బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సిములు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు.కోస్గి పట్టణానికి చెందిన ఎదిరే శివకుమార్, మన్నె రామ కృష్ణ, పశం అభితేజ్, పున్నం నరేష్, నర్సింలు,పాశం శ్రీనివాస్, కుర రవి, దస్తరం సాయిలు, ప్యట భారత్, వెంకట్రాములు,ప్యాట శ్రీను మరియు పలువురు 25 మంది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోస్గి పట్టణం నుండి పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరడం బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీలో చేరడం జరిగిందన్నారు.నరేందర్ రెడ్డి నాయకత్వంలో పార్టీలో పని చేసేందుకు ఉత్సహంతో రెండు వార్డులకు చెందిన య-ువకులు పార్టీ కండువాలు కప్పుకున్నారని బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సిములు తెలిపారు.రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు వెళ్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కోస్గి మున్సిపల్ నాయకులు కోనేరు సాయప్ప, మాధవరెడ్డి, వెంకట్ రాములు, కోట్ల మైపాల్,మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## నూతన గ్రంథలయ భవనానికి శంఖుస్థాపన.

● కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి




**కోస్గి మున్సిపల్,(మం)జనవరి,(సమయం న్యూస్) :** గ్రంథలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.మంగళవారం నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో నూతన గ్రంథలయ భవనానికి కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి భూమి పూజ నిర్వహించారు.సుమారు కోటి రూపాయల వ్యయం తో నూతనంగా నిర్మించనున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న గ్రంథలయ భవనం రోడ్డు నిర్మాణములో తొలగించనున్న నేపథ్యంలో కొత్త గ్రంథలయ భవనం నిర్మాణం చేయడం జరుతుందన్నారు.పాఠకులను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఈసందర్భంగా కడా అధికారి వెంకట్ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాసులు, గ్రంథలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జు రాములు,కోడిగంటి హరి,తుడుం శ్రీనివాస్,భానునాయక్,మాస్టర్ శ్రీనివాస్,ఓంప్రకాశ్,బిజ్జారం సర్పంచ్ విద్యాసాగర్,రాములు,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## కోతికి గాయం..

- ఫారెస్ట్ అధికారులకు సమాచారం.



**రాయపోల్, జనవరి 6:**మండల కేంద్రం రాయపోల్లోని ఓ ఇంటి వెనకభాగంలో చెట్టుపై ఉన్న కోతికి గాయాలు కావడంతో చెట్టు దిగలేని పరిస్థితి ఏర్పడింది. గాయాల కారణంగా కోతి తీవ్ర నొప్పితో చెట్టుపైనే ఉండిపోయింది.ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. గాయపడిన కోతికి తక్షణ వైద్య సహాయం అందించి రక్షించాలని వారు కోరుతున్నారు. అధికారులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వేర్ హౌస్ ను సందర్శించి పరిశీలించిన కలెక్టర్-ప్రతిక్ జైన్



**వికారాబాద్, జనవరి,06(సమయం న్యూస్) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టణం లో గల తహసీల్దార్ కార్యాలయం నందు ఉన్న వేర్ హౌస్ ను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ ప్రతిక్ జైన్.కలెక్టర్ తో పాటుట్రైని కలెక్టర్ హర్ష చౌదరి,ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నెమత్ అలీ ఉన్నారు.

## రాయపోల్ మండలంలో కాంగ్రెస్‌దే మెజారిటీ

- మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్



**రాయపోల్, జనవరి 6:**రాయపోల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులే మెజారిటీగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ తెలిపారు.మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయితీలు ఉండగా,బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన సర్పంచులు కలిపి 11 మంది,కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు 8 మంది ఉన్నారన్నారు.బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చెందిన సర్పంచులు కలిసినప్పుడే మండల అధ్యక్షుడిని ఎన్నుకునే పరిస్థితి ఏర్పడిందని,బీజేపీ సర్పంచులు మద్దతు ఇవ్వని పక్షంలో కాంగ్రెస్ పార్టీనే మండలంలో మెజారిటీ సర్పంచుల పార్టీగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షమ పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని,వాటి ప్రభావంతోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకు ప్రజల మద్దతు లభించిందని పేర్కొన్నారు.పేదలు, రైతులు,మహిళలు, యువతకు మేలు చేసే విధంగా పథకాలు అమలవుతున్నాయని చెప్పారు.ప్రజల విశ్వాసంతో ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచులు గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమిష్టిగా పనిచేస్తారని, రానున్న రోజుల్లో కూడా ప్రజల పక్షన నిలబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

● ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం -ఎస్సై విట్టాల్ రెడ్డి



**యాలాల మండలం, జనవరి, 06(సమయం న్యూస్):** తాండూర్ నియోజకవర్గం యాలాల మండలంలో మంగళవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను అగ్గనూరు గ్రామ శివారులో 03(టూ34ఖ5892,టూ34ణ0510, మరొక జాన్డీర్ ట్రాక్టర్) బెన్నూరు గ్రామంలో 01(టూ34ఎ9994) కొకట్ (టూ34ఓ6331)గ్రామంలో 01 మొత్తం ఐదు ఇసుక ట్రాక్టర్లను ఎస్సై విట్టల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని యాలాల ఎస్సై విట్టాల్ రెడ్డి తెలిపారు.

## పొరపాటుల్లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని

● జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జనవరి6( సమయం న్యూస్).:** మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల త్వరలోనే జరిగే అవకాశాలు ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు.ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా..ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.సవాలుతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను ఎంతో అప్రమత్తతో నిర్వహించాలన్నారు.అనంతరం వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు ఓటర్ జాబితాలో అభ్యంతరాలను లేవనెత్తిన అంశాలను కలెక్టర్ సమాధానాలతో నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మున్సిపల్ కమిషనర్స్, వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదూల పెండింగ్ భూసేన పూర్తి చేయండి.

● జిల్లా కలెక్టర్ కే.హైమావతి




**సిద్దిపేట జనవరి6( సమయం న్యూస్) :** దేవాదుల ప్రాజెక్టు లో భాగంగా జిల్లాలో పెండింగ్ లో ఉన్నా భూసేకరణ త్వరగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్. హైమావతి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి దేవాదుల ప్రాజెక్టు లో భాగంగా జిల్లాలో దూల్మిట్ట, మద్దూరు, చేర్యాల మండలాల్లో అవుసరమై పెండింగ్ లో ఉన్నా భూసేకరణ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఇరిగేషన్, సంబంధిత మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో విద్యారంగ అభివృద్ధికి చర్యలు

జిల్లా కలెక్టర్



**అదిలాబాద్ జనవరి6( సమయం న్యూస్) :** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం స్థానిక విద్యానగర్ ఎస్సి వసతి గృహంలో వాటర్ ప్లాంట్, గ్రీసర్ లను ప్రారంభించి బ్లాంట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చదువు పై శ్రద్ధ వహించి, పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని, నిరంతరం పర్యవేక్షంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించి, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, షెడ్యూలు కుల అభివద్ధి శాఖ అధికారిని బి. సునీత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగు ఉత్పత్తి నిర్వహణపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

జిల్లా సహకార అధికారి సత్యనారాయణ



**మంచిర్యాల జనవరి 6( సమయం న్యూస్).**వ్యవసాయ రంగంలో పంట సాగు ఉత్పత్తి నిర్వహణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల కార్యకలాపాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి వరంగల్. సి. టి. సి. ప్రిన్సిపల్ ఎల్ .యాకూబ్ నాయక్, ప్రధాన శిక్షణదారు భూసరపు శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణలో లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్, ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, మార్కెట్ లింకేజ్, డిజిటల్ లిటరసీ, డ్రోన్ - వ్యాపార కార్యకలాపాలపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పంట సాగులో అధిక ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారిక పర్సన్ ఇంచార్జ్ లు, ఎఫ్ పి ఓ ల సి ఈ ఓ లు, అకౌంటెంట్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణతకు కార్యాచరణ సిద్ధం చేయండి.

● జిల్లా కలెక్టర్ కే హైమావతి




**సిద్దిపేట జనవరి6( సమయం న్యూస్) :** జిల్లాలో 10వ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ బద్ధంగా పదో తరగతి విద్యార్థులచే ప్రత్యేకంగా చదివించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి ప్రభుత్వ విద్యాలయాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, వివిధ గురుకులాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లతో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల వారీగా గత సంవత్సరం పదవ తరగతిలో సాధించిన ఉత్తీర్ణత శాతం మరియు ఈసారి 100% ఉత్తీర్ణత సాధించడానికి తీసుకున్న చర్యలపై సమీక్షంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పదో తరగతి ఫలితాల్లో జిల్లా ఉన్నత స్థానాలను సాధిస్తూ ఆదర్శంగా నిలిచిందని అదే మాదిరిగా ఈసారి కూడా 100% ఉత్తింద్రత సాధించేలా ప్రత్యేక కార్యచరణ ప్రకారం విద్యార్థులను చదివించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో రేపటి నుండే ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 4:30 గంటల నుండి 5:30 గంటల వరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్టులలో కచ్చితంగా ఉత్తీర్ణత అయ్యేలా ప్రత్యేకంగా తర్ఫీదు నివ్వాలని అన్నారు. విద్యార్థులచే బట్టి పట్టించడం కాకుండా సబ్జెక్ట్ అర్థమయ్యేలా బోధించాలని అన్నారు. పేరెంట్స్ మరియు సంక్షమ హాస్టల్లో సంక్షమ అధికారులతో సమావేశాలు నిర్వహించి కచ్చితంగా ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు పరీక్ష సమయంలో టెన్షన్ కు గురికాకుండా ముందుగా ట్రేస్ మేనేజ్మెంట్ పై తర్ఫీదు నివ్వాలని అన్నారు. పిల్లలు చదువుతోపాటు వాళ్ళు చెప్పదలుచుకున్నది ధైర్యంగా చెప్పినప్పుడే పరీక్షలలో మరియు భవిష్యత్తులో కూడా రాణిస్తారు కాబట్టి ఆదిశగా వారిని మోటివేట్ చేయాలని అన్నారు. పదవ తరగతి చదువుతున్న ఇప్పటికీ సరిగా చదవడం రాయడం రాని విద్యార్థులు ఉండడం దురదృష్టకరమని ఇలాంటి పరిస్థితి రాకుండా ప్రాథమిక స్థాయి నుండే రాయడం చదవడం పై త్వరలోనే ప్రైమరీ స్కూల్స్ టీచర్లతో కూడా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని అన్నారు. హైస్కూలలో కూడా అన్ని తరగతుల విద్యార్థులు సరిగా చదివేలా, రాసేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. అందరికీ సమాన విద్య అవకాశాలు లభించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆమేరకు ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను నెలకొల్పడం జరిగిందని, మంచి నైపుణ్యత గల ఉపాధ్యాయులు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని అన్నారు. కొన్ని స్కూళ్లలో విద్యార్థుల అడ్మిషన్స్ చాలా తక్కువ ఉన్నాయని విద్యార్థుల అడ్మిషన్ పెరిగేలా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరగాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఆరోగ్యంగా పెరిగేలా ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు మరియు కేజీబీవీ లలో మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక అభ్యసన ప్రణాళిక బుక్లెట్లను ఆవిష్కరించారు. రాష్ట్రస్థాయి చెకుమకీ సైన్స్ సంబరాలు 2025 లో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతులను పొందిన సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, బీసీ సంక్షమ శాఖల అధికారులు, అన్ని మండలాల ఎంఈఓలు, సోషల్ వెల్ఫేర్ , బీసీ వెల్ఫేర్ మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ల డిసిఓ లు, ప్రిన్సిపాల్ లు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ పాఠశాలలకు ఆటోలు, ప్రైవేటు, బస్సులు తర్వాత వచ్చే సమయంలో ఆయా వాహనాల డ్రైవర్ల కండిషన్లు లైసెన్సులు వాహన కండిషన్లు, వాహనం కాల పరిమితి అన్ని పరిశీలించాలని అన్నారు. ముఖ్యంగా అధిక లోడుతో ఆటోలలో విద్యార్థులను రవాణా చేయడంలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటోలో ఆరుగురికి మించి విద్యార్థులను తీసుకురాకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, డిఇఓ శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

● మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్
● నారాయణపేట ఎస్పీ డాక్టర్. వినిత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు



**మద్దూర్ మున్సిపల్,(మం)జనవరి,06(సమయం న్యూస్)**

పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న వాహనాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని, ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మద్దూర్ టౌన్ పరిధిలో పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న ఆటోలు, ఇతర వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్లో నిబంధనలకు విరుద్ధంగా ప్యాసింజర్లను తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి వీఎ× అధికారులకు అప్పగించడం జరిగిందని, అలాగే వాహన చట్టాలను ఉల్లంఘించిన 20 వాహనాలకు మొత్తం రూ.6,365/- జరిమానా విధించడం జరిగిందని ఎస్సై వివరించారు.పరిమితికి మించి ప్యాసింజర్లను తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం అధికంగా ఉంటుందని, ఇది ప్రయాణికుల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఆటోలు, గూడ్స్ వాహనాల్లో అక్రమంగా ప్యాసింజర్లను లేదా ఓవర్లోడింగ్తో సరుకులను తరలించకూడదని పోలీస్ స్టేషన్లో వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ప్రజల ప్రాణాల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, వాహనదారులు తమ వాహనాలకు అనుమతించిన పరిమితికి లోబడి మాత్రమే ప్యాసింజర్లు లేదా సరుకులు తరలిస్తూ, హెల్మెట్, సీటుబెల్ట్, లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని,ఇలాంటి ప్రత్యేక డ్రైవ్లు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## మున్సిపల్ ముసాయిదా ఓటర్ జాబితా పై గుర్తింపు పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం.



**కామారెడ్డి జనవరి 6( సమయం న్యూస్). :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గారి ఆదేశానుసారము మంగళవారం శ్రీ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్., జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్, కామారెడ్డి గారి ఆధ్యక్ష్యతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మునిసిపల్ ఎన్నికల ముసాయిద ఓటర్ జాబిత పై సమావేశము నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు గురించి అభ్యంతరాలు తెలిపినారు మరియు సూచనలు చేసినారు. ఇట్టి అభ్యంతరాలను మరియు సూచనలను త్వరగా పరిశీలించి నిర్ణయించిన గడువులోపు తగు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అధనపు కలెక్టర్ (రెవెన్యూ), రాజస్వ మండల అధికారి, కామారెడ్డి, తహసీల్దార్, కామారెడ్డి, పరిపాలన అధికారి, కలెక్టర్ కార్యాలయము, కామారెడ్డి, మునిసిపల్ కమీషనర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

## ఉత్తమ సేవా పతకాలుః పొందిన పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,



**వికారాబాద్, జనవరి,06(సమయం న్యూస్) :** శాంతిభద్రతల పరిరక్షణలో మరియు విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులను ప్రభుత్వం ःఉత్తమ సేవా పతకాలః తో గౌరవించింది. నూతన సంవత్సర పురస్కారాలలో భాగంగా ప్రకటించిన ఈ పతకాలను అందుకున్న అధికారులను జిల్లాఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించిన వారు: 1.ఎ. శ్రావణ కుమార్ (డీఎస్పీ, ఏఎస్సై), 2.. మోహన్ రాజ్ (ఏఆర్ఎస్సై), 3.జి. ప్రకాశ్ (ఏఆర్ఎస్సై), 4.పి. సంజీవయ్య (ఏఆర్ఎస్సై), 5.ఎస్. విఠలయ్య (హెడ్ కానిస్టేబుల్).ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ःపోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో చూపే అంకితభావానికి ఈ పతకాలు గుర్తింపు. ఇది మిగిలిన సిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని ఎస్పీ తెలిపారు



## అటవీ ప్రాంతాల్లో రహదారి పనుల అనుమతులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ జనవరి6( సమయం న్యూస్). :** జిల్లాలో అటవీ ప్రాంతాల మీదుగా ప్రతిపాదించిన రహదారి నిర్మాణ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు, పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ (డీపీఆర్ఈ) పరిధిలోని 11 కీలక రహదారి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ సంరక్షణ చట్టాల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అభివృద్ధి పనులు కొనసాగించాలని సూచించారు. తిరస్కరణకు గురైనవి, పెండింగ్లో ఉన్న రహదారి పనుల దరఖాస్తులపై ఇంజనీరింగ్ అధికారులు వెంటనే క్షత్రస్థాయి పరిశీలన చేపట్టి, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అటవీ డివిజనల్ అధికారి చిన్న విశ్వనాథ్ బుసా రెడ్డి, అటవీ క్షత్ర అధికారులు గులాబ్ సింగ్, పుండలీక్, సంతోష్, అటవీ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాతర్ పల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహణ



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 6 :** లైఫ్ క్యూర్ హాస్పిటల్ గజ్వేల్ వారి ఆధ్వర్యంలో దాతర్ పల్లి గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలకు అన్ని రకాల రక్త పరీక్షలు చేయడం జరిగింది ప్రజలకు అవసరమైన మందులను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లైఫ్ ప్యూర్ హాస్పిటల్ నిర్వాహకులు అంతనూరీ శివకుమార్ సర్పంచ్ బాసు దివ్య రాజకుమార్, ఉప సర్పంచ్ బారు నాగలక్ష్మ అరవింద్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**పరిగిలో 53వ రాష్ట్ర స్థాయి బాల విజ్ఞానిక్ ప్రదర్శన ముగింపు సభలో ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి**

**పరిగి, మున్సిపల్,జనవరి,06(సమయం న్యూస్) :** భవిష్యత్తు మొత్తం విజ్ఞాన శాస్త్రం, సాంకేతికతపై ఆధారపడి ఉందని, విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగాత్మక అవగాహన, స్టేమ్ ఆధారిత సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా పరిధిలో నిర్వహించిన 53వ రాష్ట్ర స్థాయి బాల విజ్ఞానిక్ ప్రదర్శన (ఆర్ఎస్బివిపి) 2025ఉ26 ముగింపు కార్యక్రమం పరిగి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ సెంటర్ఉ1 పాఠశాలలో మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టిఆర్ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంవత్సరం బాల విజ్ఞానిక్ ప్రదర్శనకు"స్టేమ్ ఫర్ వికసిత్, ఆత్మనిర్భర్ భారతు అనే ఫోకల్ థీమ్‌ను నిర్ణయించగా, ఆ థీమ్‌కు అనుగుణంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా 240 పాఠశాలల నుంచి 450 మంది విద్యార్థులు, మొత్తం 252 సైన్స్ ప్రాజెక్టులతో ఈ ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, సాంకేతికత, స్వావలంబన వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎమ్మెల్యే విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్టాల్స్‌ను పరిశీలించి, ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న ఆలోచనలు, ప్రయోగాత్మక విధానాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనా శక్తి, సృజనాత్మకత అభినందనీయమని ప్రశంసిస్తూ ఉత్తమ ప్రదర్శనలు ఏర్పాటు చేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాల విజ్ఞానిక్ ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కష్టపడి చదివితే ఆకాశమే హద్దుగా విజయం



సాధించవచ్చని, మన ప్రాంత విద్యార్థులు ఇటీవల జరిగిన గ్రూప్ఉ1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఐటిఐ కాలేజీలు, లెర్నింగ్ యూనిట్లు, పారిశ్రామిక వాడలు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు పరిగిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతుండటం యువతకు గొప్ప అవకాశమని తెలిపారు. అలాగే వికారాబాద్ వరకు నాలుగు లైన్లు, షాద్‌నగర్ వరకు నాలుగు లేన్ల రహదారులు, త్రిపుల్ ఆర్, రైల్వే లైన్ వంటి అభివృద్ధి పనులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,"కష్టపడి మాత్రమే కాకుండా ఇష్టపడి చదవాలి. పాఠశాల దశ నుంచే లక్ష్యం పెట్టుకొని ముందుకు సాగాలని, మీ కలలను నిజం చేసుకునే శక్తి మీలోనే ఉంది" అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్, పాఠశాల విద్యా శాఖ అధికారులు, డీఈఓ, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, సైన్స్ గైడ్స్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులను, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించగా, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు

● **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జనవరి 6( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా



ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈ ఆర్ ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎ.డి.ఎస్. (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదవండి..జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య

**సంగారెడ్డి, జనవరి 6( సమయం న్యూస్).:** విద్యార్థులు లక్ష్యంతో, ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య అన్నారు.

మంగళవారం జిన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. సిలబస్ పూర్తి అయిందా, ప్రాక్టికల్స్ ఎప్పుడు ప్రారంభమవుతున్నాయి, హాల్ టిక్కెట్లు వచ్చాయా, పరీక్ష కేంద్రాల వివరాలు తెలుసుకున్నారా అంటూ ఆరా తీశారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షలకు ఎంతమంది సిద్ధమవుతున్నారో, ఏ పరీక్షలు రాయాలను

కుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి మంచి కళాశాలల్లో సీట్లు పొందేలా కష్టపడి చదవాలని ప్రోత్సహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచే సరైన ప్రణాళికతో చదువును ప్రారంభించాలని ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సూచించారు. మీ _రియర్ మొత్తం ఇంటర్ చదువుతోనే నిర్ణయమవుతుంది. క్రమశిక్షణతో, లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం మీ సొంతమవుతుందని కలెక్టర్ విద్యార్థులకు హితవు చేశారు. అనంతరం కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పలు తరగతులను కలియతిరిగి పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ పురోగతి, ప్రతిరోజూ జరుగుతున్న ప్రత్యేక తరగతులు, బోధిస్తున్న సబ్జెక్టుల వివరాలు అడిగి



తెలుసుకున్నారు. భోజన నాణ్యతపై అడగగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా లక్ష్యంతో చదవాలని కలెక్టర్ సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి అంటూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, కస్తూర్బా బాలిక విద్యాలయ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన మోమిన్‌పేట్ పిఎస్ సైబర్ వారియర్ ను అభినంధించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్.



**వికారాబాద్, జనవరి,06(సమయం న్యూస్) :** సైబర్ నేరాల నియంత్రణలో మరియు బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ (కానిస్టేబుల్) ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి,ఐపీఎస్ మరియు సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ షికా గోయల్,ఐపీఎస్ చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతిని అందుకున్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో మరియు కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయంతో, ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావిద్ పాషా ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే నిధులతో ఖాన్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**పరిగి,మున్సిపల్, జనవరి 06 (సమయం న్యూస్):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఖాన్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టిఆర్ఆర్) నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి సయ్యద్ సర్వర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఖాన్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారంతో 13వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని ఇంచార్జి సర్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సంచర్ల సాంఘిక సంక్షమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థి ను ల అస్వస్థత పై విచారణ కు ఆదేశాలు.


**జిల్లా కలెక్టర్**

**మహబూబ్ నగర్ జనవరి6( సమయ్దం న్యూస్) :** జిల్లాలో మహమ్మదాబాద్ మండలం లో నంచర్ల లో తెలంగాణ సాంఘిక సంక్షమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని లు అస్వస్థత కు గురైనట్లు వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల పట్ల జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పందించారు. ఈ మేరకు సాంఘిక సంక్షమ శాఖ డి.డి.సునీత,సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ కర్త వాణిశ్రీ లను వెంటనే గురుకుల పాఠశాల ను సందర్శించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారుజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం సాంఘిక సంక్షమ శాఖ డి.డి.సునీత,సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ కర్త వాణిశ్రీ లు నంచర్ల సాంఘిక సంక్షమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. గురుకుల పాఠశాలను సందర్శించి గురుకుల పాఠశాలలో వంట శాల,డార్మిటరీలు,వాష్ రూమ్,వెల్నెస్ సెంటర్ లు పరిశీలించారు . విద్యార్థినులు ,ఉపాధ్యాయులతో మాట్లాడారు..సోమవారం ఉదయం అల్పాహారం తర్వాత 5 గురు విద్యార్థినిలు అస్వస్థతకు గురి కాగా వారికి ముహమ్మదా బాద్ పి.హెచ్.సి లో ఇంజెక్షన్,సెలైన్ పెట్టి చికిత్స ఇప్పించినట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ అరుణ వివరించారు.

విద్యార్థిని ల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు..కలెక్టర్ కు ఈ మేరకు నివేదిక సమర్పించనున్నట్లు సాంఘిక సంక్షమ శాఖ డి.డి. శ్రీమతి సునీత తెలిపారు

# 9.50 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత:

● **అక్రమంగా పిడిఎస్ రైస్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం-ఎస్సై బాలరాజు**



**గుండుమాల్ మండలం, జనవరి,06(సమయం న్యూస్) :** కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గుండుమల్ మండల కేంద్రంలోని చాకలి నరసింహులు స/శీ నరసప్ప అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి్రాణా రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా అట్టి పిడిఎస్ రైసు 9.50 క్వింటళ్ళు ఉన్నాయని డిటి. పంచనమానంతరం చాకలి నరసింహులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోస్గి ఎస్ఐ బాలరాజు తెలిపారు. కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బాలరాజు హెచ్చరించారు.

# సురక్షత ప్రయాణం - అందరి బాధ్యత

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్




**కొత్తగూడెం జనవరి6( సమయం న్యూస్).:** ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈరోజు 'రోడ్డు భద్రతా అభియాన్ణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అవగాహన ర్యాలీని కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, ఇది కేవలం జరిమానాల కోసం కాదని, ప్రాణ రక్షణ కోసమని స్పష్టం చేశారు. అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. ఈ ప్రచారంలో భాగంగా వారం రోజుల పాటు పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.cప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు.మీ గమ్యాన్ని సురక్షతంగా చేరుకోవడమే మీ కుటుంబానికి మీరు ఇచ్చే అతిపెద్ద కానుకc అని న్యాయమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, నిరంజన్ రావు, పావని, పి.పి రాజారావు, ట్రాఫిక్ ఎస్.ఐ గడ్డం ప్రవీణ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్ బిక్షమయ్య జానకిరామ్, రాజమణి, షాహిన్, వీరభద్రం తదితర పారా లీగల్ వాలంటీర్స్ మరియు కోర్ట్ సిబ్బంది, ట్రాఫిక్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలలో జిల్లా గాయకులు సత్తా చాటాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

● జాతీయ స్థాయి యువజన ఉత్సవాల పోటీలకు

● ఎంపికైన వారిని అభిందించిన జిల్లా కలెక్టర్.



**నిర్మల్ జనవరి6( సమయం న్యూస్) :** జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల పోటీల్లో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన విద్యార్థులను కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం అభినందించారు. యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పాటల పోటీలలో విద్యార్థులు, ఏ. మంజుల, ఎస్. కావ్య, టి. శ్రుతి . అనుష్క, టి. సాత్విక, సాయి కృప, బి. గంగామణి, ఆర్. శ్రీనిధి, పి. శివప్రసాద్, ఎస్. బ్రహ్మయ్య ల బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచింది. వీరు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కలెక్టర్ అభినందించారు. ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పాటల పోటీలలో సత్తా చాటి, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షంచారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జనవరి6( సమయం న్యూస్) :** మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్మల్ ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందామని గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఉత్సవాల వేదిక ద్వారా ప్రజలకు పరిచయం చేయగలిగామని అన్నారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలని, సుందరీకరణ పనులు చేపట్టి మరుగుదొడ్లు, లైటింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే వాహనాల పార్కింగ్కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఈఓ భోజన్న, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఆర్అండ్బీ ఈఈ నర్సయ్య, డీపీఆర్వో విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఈడీఎం నదీమ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉడందాపూర్ రిజర్వాయర్ ఆర్ అండ్ ఆర్ పనులు వేగవంతం చేయాలి

● కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ జనవరి6( సమయం న్యూస్) :** జిల్లాలోని ఉడందాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టుకు సంబంధించిన పునరావాసం (ఆర్ అండ్ ఆర్) పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఉదండపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పరిధిలో కొన్ని చోట్ల మిగిలిపోయిన భూ స్వాధీన ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వి. సి సమావేశ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, వల్లూరు, ఉదండ పూర్ ప్రాంతాల్లో కొంతమంది రైతులకు ఇంకా పరిహారం అందలేదని. కొన్ని న్యాయ పరమైన సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

ఉదండ పూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ఎన్ని ప్లాట్లు అందుబాటులో ఉన్నాయో, ఇప్పటివరకు ఎన్ని ప్లాట్లు కేటాయించారో, ఇంకా ఎంత మందికి కేటాయించాలి నివేదిక సమర్పించాలని ఆదేశించారు పునరావాస కాలనీల్లో పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆలయాలు, బస్ షెల్టర్ల నిర్మాణం, మిషన్ భగీరథ తాగునీటి పైప్లైన్ ఏర్పాటు వంటి మౌలిక సదు-పాయాల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పరిహారం చెల్లించినప్పటికీ కొన్ని భూముల స్వాధీనం ఇంకా తీసుకోకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత భూముల స్వాధీనానికి అవసరమైన న్యాయ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి భూమిని ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉడందాపూర్ రిజర్వాయర్కు సంబంధించిన అన్ని ఆర్ అండ్ ఆర్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి భూ నిర్వాసితులకు త్వరితగతిన న్యాయం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ ఈ. నవీన్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్తో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్,పార్టీ ఇన్చార్జి నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించరూ.ఈ సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా స్థాయి పార్టీ పదవులకు అర్హులైన వారు రేపటి వరకు దరఖాస్తులు సమర్పించుకోవాల్సిందిగా సూచించారు.గత సర్పంచ్ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70 శాతం విజయాలు సాధించారని,అదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా పరిగి మునిసిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే గారు ధీమా వ్యక్తం చేశారు.పార్టీ గెలుపు కోసం మున్సిపల్ నాయకులు, గ్రామాలలోని సర్పంచ్లు, కార్యకర్తలు నిరంతరాయంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ మాట్లాడుతూ, ఏఐసీసీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గం నుంచి అర్హులైన వారు డీసీసీ స్థాయి పార్టీ పదవులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారిని ముందుకు తీసుకువచ్చి,గత పార్టీ అనుభవం ఉన్నవారిని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తామని ఆయన అన్నారు.

# తాండూరు పట్టణ ఓటర్ల జాబితాలో తీవ్ర వ్యత్యాసాలు.

గందరగోళంగా ఓటర్ల విభజన..

తక్షణ విచారణ కోరుతున్నాం -పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు,జనవరి,06(సమయం న్యూస్) :** ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, తప్పుగా నమోదు అయిన ఓటర్ల పేర్లను తొలగించి, గత మున్సిపల్ ఎన్నికల వార్డు మ్యాపింగ్ ప్రకారం సరిచేసి ఓటర్ల జాబితాను రూపొందించాలని పైలెట్ రోహిత్ రెడ్డి మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడరు..తాండూరు పట్టణంలో తాజాగా విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నట్లు రోహిత్ రెడ్డి తెలిపారు. వార్డుల వారిగా జరిగిన ఓటర్ల విభజన కూడా చాలా గందర గోళంగా ఉందన్నారు. 2019ఉ2020 మున్సిపల్ ఎన్నికల సమయంలో తాండూరు పట్టణంలో మొత్తం ఓటర్ల సంఖ్య 64,090గా ఉండగా, 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ సంఖ్య 66,304కు పెరిగిందన్నారు. అంటే నాలుగేళ్ల వ్యవధిలో కేవలం 2,214 ఓటర్ల మాత్రమే పెరుగుదల నమోదు కాగా తాజాగా 2026 సంవత్సరానికి విడుదలైన ఓటర్ల జాబితాలో మె-ుత్తం ఓటర్ల సంఖ్య 77,110 అంటే 2023 తర్వాతి కాలం లోనే 10,806 ఓటర్లు అదనంగా నమోదైనట్లు అవుతోందని ఆయన పేర్కొన్నారు.కొత్తగా 18 ఏళ్లు నిండిన ఓటర్లు, సహజ జనాభా పెరుగుదల కారణంగా కొంతమేర పెరుగుదల సహజమే అయినప్పటికీ, ఈ స్థాయిలో ఒకేసారి ఓటర్ల సంఖ్య పెరగడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, అర్హతలేని మరియు తప్పుగా నమోదు అయిన ఓటర్ల పేర్లను తొలగించి, గత మున్సిపల్ ఎన్నికల వార్డు మ్యాపింగ్ ప్రకారం సరిచేసి ఓటర్ల జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, నరేందర్ గౌడ్, సలీం, అనురాధ, రవీందర్, బషారత్ అలీ, యూనిస్, అంజద్ ఖాన్, జావేద్, నరసింహ, అస్ఫక్ తదితరులు ఉన్నారు.



# తాండూరు గంగోత్రి విద్యాలయం కు మొదటి బహుమతి

పవర్ ప్లాంట్ విభాగంలో విజేతగా 10వ తరగతి విద్యార్థిని సారానదీమ్

**తాండూర్,జనవరి,06(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో తాండూర్ పట్టణానికి చెందిన గంగోత్రి విద్యాలయం కు చెందిన విద్యార్థులు మొదటి స్థానం దక్కించుకున్నారు. పవర్ ప్లాంట్ విభాగంలో 10వ తరగతి విద్యార్థిని సారానదీమ్ విజేతగా నిలిచింది. జిల్లా స్థాయిలో మొదటి బహుమతికి ఎంపికైన విద్యార్థినికి గంగోత్రి విద్యాలయ కరస్పాండెంట్ ఇందూర్ రాములు ప్రిన్సిపాల్ గోపాల్ నాయుడు వైస్ ప్రిన్సిపాల్ సరితా దేవి లు అభినందనలు తెలియజేశారు.

# నేటి నుండి ఆదివారం వరకు త్రాగు నీటి సరఫరా లో అంతరాయం

మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్



**వికారాబాద్, జనవరి,06 (సమయం న్యూస్) :** జనవరి 7 నుండి జనవరి 11వరకు త్రాగు నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడ్తుందని మిషన్ భగీరథఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లూరు నుండి గౌరిదేవిపల్లి వద్ద వాల్వ్ మరమ్మత్తుల నిర్వహణ కారణంగా ముడి నీరు రానందున వికారాబాద్ , తాండూర్,పరిగి నియోజకవర్గ పరిధిలో ఉన్నా మున్సిపాలిటీ మరియు గ్రామాలకు నీటి సరఫరా చేయలేకపోతున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలు ఈ అంతరాయాన్ని గుర్తించి సహకరించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

# ఫామ్ కోసం కోహ్లీ గట్టిగా పోరాడాల్సింది

## భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడంపై భారత మాజీ క్రిటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ నిరాశ, విచారం వ్యక్తం చేశాడు. కింగ్ కోహ్లీ రెడ్ బాల్_రీర్?కు ముందుగానే ముగింపు పలకడానికి బదులుగా, తన ఫామ్?ను తిరిగి పొందడానికి మరింత గట్టిగా పోరాడాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఫ్యాబ్ ఫోర్?లోని జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ వంటి బ్యాటర్లు టెస్టుల్లో రాణిస్తున్న సమయంలో కోహ్లీ ఆ ఫార్మాట్?కు దూరం కావడం బాధగా ఉందన్నాడు. ఈ మేరకు టెస్టు క్రిట్?కు విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పడం గురించి తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇన్?స్టాలో సంజయ్ మంజ్రేకర్ ఓ వీడియోను షేర్ చేశారు. టెస్టు క్రిట్?లో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ రోజురోజుకు సరికొత్త శిఖరాలు అందుకుంటున్నాడని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ఈ నేపథ్యంలో తన మనసు మాత్రం విరాట్ కోహ్లీ వెంటే పరుగులు తీస్తోందన్నాడు. విరాట్ చాలా ముందుగానే టెస్టులకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. రిటైర్ అవ్వడానికి ఐదేళ్ల ముందు నుంచి అతడు సరైన ఫామ్ లేక ఇబ్బంది పడ్డాడని గుర్తు చేసుకున్నాడు. అయినా సరే పట్టువీడకుండా ఆడాడని, గత ఐదేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 31గా ఉందని వెల్లడించాడు. అలాంటపుడు తన లోపాలు సరిచేసుకుని ముందుకు సాగాల్సిందిపోయి టెస్టు క్రిట్ నుంచి రిటైర్ కావడం దురదృష్టకరమన్నాడు. జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ టెస్టు క్రికెట్‌లో మరింత గొప్పగా పేరు తెచ్చుకుంటూ ఉంటే కోహ్లీ మాత్రం ఇలా చేయడం విచారకరమని పేర్కొన్నాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డే ఫార్మాట్లో మాత్రం విరాట్ కొనసాగుతున్నాడని, ఆ నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపర్చిందని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. cవిరాట్ కోహ్లీ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేది. కానీ అతడు టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డేలలో మాత్రం కొనసాగాలనే నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయం నన్ను నిరాశకు గురిచేసింది. టెస్టు, టీ20 క్రిట్ ఈ రెండు బ్యాటర్‌కు భిన్నమైన సవాళ్లను ఇస్తాయి. టెస్టు క్రిట్ ఓ ఆటగాడిని ఎల్లప్పుడూ పరీక్షస్తుంటుంది. కానీ కోహ్లీ దానినే వదిలేయడం గమనార్హం. బాగా ఫిట్‌గా ఉండి కూడా ఇంకొన్నాళ్లు పోరాడకుండా కోహ్లీ టెస్టు ఫార్మాట్‌ను వదిలిలేశాడు. ఒకవేళ కోహ్లీని ఒక సిరీస్ నుంచి తప్పిస్తే ఫస్ట్ క్లాస్ క్రిట్ ఆడాల్సింది. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇవ్వడానికి ప్రయత్నించాల్సింది.c అని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవలే టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. దేవుడు తనకు వరం ప్రసాదించి ఏదైనా కోరుకోమంటే కోహ్లీ తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకొని టెస్టు క్రిట్ ఆడేలా చేయమని అడుగుతానని చెప్పాడు. 1.5 బిలియన్ల జనాభా ఉన్న దేశానికి ఇంతకంటే ఆనందాన్ని ఏదీ ఇవ్వదన్నాడు. 20 ఏళ్ల యువకుడిలా విరాట్ ఫిట్ నెస్ ఉందని, అతడు 24 క్యారెట్ల గోల్డ్ అని కొనియాడాడు. ఈ మేరకు ఇన్?స్టా పోస్టులో రాసుకొచ్చాడు.ప్రస్తుతం కింగ్ కోహ్లీ వన్డే ఫార్మాట్?లో మాత్రమే కొనసాగుతున్నాడు. టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పేశాడు. కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లలో (210 ఇన్నింగ్స్ లు) 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. 2019 చివరి నాటికి కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 54.97 ఉండగా, రిటైర్మెంట్ అయిననాటికి 46.85కి పడిపోయింది.గత ఐదేళ్లుగా టెస్ట్ క్రిట్‌లో కోహ్లీ పేలవ ఫామ్?తో సతమతమయ్యాడు. 2021 నుంచి విరాట్ తాను ఆడిన 39 టెస్టు మ్యాచ్‌లలో (69 ఇన్నింగ్స్ లు) 30.72 సగటుతో 2028 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, తొమ్మిది అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలర్లు ఆఫ్ స్టంప్?కు వెలుపల బంతులు వేసి కోహ్లీ బలహీనతను ఉపయోగించుకుని ఎక్కువసార్లు ఔట్ చేశారు. గత ఐదేళ్లలో కోహ్లీని ఎక్కువ సార్లు (5) ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఔట్ చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి సిరీస్‌లో కోహ్లీ తొమ్మిది ఇన్నింగ్స్‌లలో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు.

# గిల్, సూర్య, యశస్వి జైస్వాల్ అట్టర్ ఫ్లాప్!

ప్రతిష్టాత్మక విజయ్ హాజరే ట్రోఫీ 2025 టోర్నీఅబశ్రీశ్రీలో బరిలోకి దిగిన భారత వన్డే_ప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ తీవ్రంగా నిరాశపర్చారు. మంగళవారం జరిగిన ఐదో రౌండ్ విజయ్ హాజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. 12 బంతుల్లో 11 పరుగులే చేసి వెనుదిరిగాడు. గోవాతో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. తీవ్రంగా నిరాశపరిచాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు అతని వైఫల్యం ఆందోళన కలిగిస్తోంది. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం శుభ్‌మన్ గిల్ ఒక్క చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో మెడనొప్పికి గురైన అతను.., టీ20తో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. విజయ్ హజారేతోనే రీఎంట్రీ ఇచ్చిన గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు.హిమాచల్ ప్రదేశ్‌తో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్(15), సూర్యకుమార్ యాదవ్(24) విఫలమయ్యారు. గాయం తర్వాత బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్(82) మాత్రం టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహించిన అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వైట్లకు 299 పరుగుల భారీ లక్ష్యన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన మహమ్మద్ సిరాజ్(4/58) నాలుగు వైట్లతో సత్తా చాటాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. ఈ మ్యాచ్‌లోనే మహమ్మద్ షమీ(3/70) మూడు వైట్లు పడగొట్టాడు. సిరాజ్, గిల్, శ్రేయస్, జైస్వాల్.. బుధవారం బరోడాకు వెళ్లనున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ నేపథ్యంలో అక్కడ జట్టుతో చేరనున్నారు. న్యూజిలాండ్‌తో తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# ఆంధ్ర మహిళా క్రికెట్‌కు మెంటార్‌గా మిథాలీరాజ్!

## ఏసీఏలో నూతన శకం.. ప్రపంచ స్థాయి ప్రమాణాల దిశగా అడుగులు



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ క్రీడా చరిత్రలో, మరీ ముఖ్యంగా క్రికెట్ రంగంలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తన రూపురేఖలను మార్చుకుంటూ, ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకునే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం రాష్ట్ర మహిళా క్రికెట్ ముఖచిత్రాన్ని మార్చేయనుంది. భారత మహిళా క్రికెట్ దిగ్గజం, రికార్డుల రారాణి మిథాలీరాజ్‌ను ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టుకు మెంటార్‌గా నియమిస్తున్నట్లు ఏసీఏ ప్రకటించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధించిన మిథాలీరాజ్ అనుభవం ఆంధ్ర మహిళా క్రికెటర్లకు వెలకట్టలేని ఆస్తి కానుంది. ఆమె మెంటార్‌గా వ్యవహరించడం వల్ల రాష్ట్రంలోని మహిళా క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం నిండటమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ఏసీఏ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

### అంతర్జాతీయ కోచింగ్‌తో..

కేవలం మహిళా క్రికెట్‌కే కాకుండా, పురుషుల క్రికెట్‌కు కూడా ఏసీఏ పెద్దపీట వేసింది. ఆంధ్ర రంజీ, సీనియర్ జట్లకు అంతర్జాతీయ స్థాయి కోచింగ్ మెలకువలు నేర్పించేందుకు న్యూజిలాండ్ మాజీ ఆటగాడు, ప్రముఖ కోచ్ గ్యారీ స్టీడ్‌ను రంగంలోకి దించుతున్నారు. ఒక విదేశీ కోచ్ పర్యవేక్షణలో మన క్రీడాకారులు శిక్షణ పొందడం వల్ల వారి టెక్నిక్ మెరుగుపడి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం లభిస్తుంది. విజయవాడ వేదికగా ఏసీఏ నూతన అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సెక్రటరీ సానా సతీష్ మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో ఏసీఏ సాధించిన ప్రగతిని వివరించారు. మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో మార్పులు చేసి చూపిస్తున్నామన్నారు.

అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికైన విశాఖ స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కుర్చీలను మార్చడంతో పాటు, ప్రధాన మైదానం తరహాలోనే 'బి-గ్రౌండ్'లో కూడా అత్యాధునిక రెస్ట్ రూమ్స్, ఇతర వసతులు కల్పిస్తున్నారు. మంగళగిరి స్టేడియాన్ని కేవలం క్రికెట్‌కే పరిమితం చేయకుండా, పూర్తి స్థాయి స్పోర్ట్స్ సెంటర్‌గా మార్చడమే లక్ష్యంగా ఏసీఏ పనిచేస్తోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) ఏ స్థాయిలో శిక్షణ ఇస్తుందో, అదే ప్రమాణాలతో మూలపాడును అభివృద్ధి చేయనున్నారు. కడప స్టేడియంలో క్రీడాకారుల సౌకర్యార్థం ప్రత్యేక గదుల నిర్మాణం చేపడుతున్నారు.

### మహిళా క్రికెటర్లకు పెద్దపీట

మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించడంలో ఏసీఏ ముందుంటోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టేడియం రెండు ప్రధాన ద్వారాలకు మహిళా క్రికెటర్ల పేర్లు పెట్టి వారిని గౌరవించారు. త్వరలోనే రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన 'మహిళా క్రికెట్ అకాడమీ'ని ఏర్పాటు చేయనున్నట్లు చిన్ని వెల్లడించారు. గడిచిన ఏడాదిలో ఉమెన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించడం ఏసీఏ సమర్థతకు నిదర్శనంగా నిలిచింది.క్రికెట్‌ను కేవలం నగరాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు ఏసీఏ ప్రణాళికలు రచించింది. 'రూరల్ టాలెంట్ సెర్చ్' పేరుతో పల్లెల్లోని ప్రతిభావంతులను గుర్తించి, వారికి ప్రత్యేక కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నారు.

# భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!

## సిడ్నీ వేదికగా ఇంగ్లండ్ తో ఆఖరి టెస్ట్
## 105 బంతుల్లో ట్రావిస్ హెడ్ సెంచరీ



యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163),ప్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వైట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) మూడు వైట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వైట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వైట్ తీసారు. 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకేల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్.. నేసర్‌తో కలిసి మూడో వైట్‌కు 72 పరుగులు జోడించాడు.నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా.._రీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెతెల్ వైట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వైట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) నాలుగు వైట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వైట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వైట్ తీసారు. నాలుగో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. ఇంగ్లండ్ కూడా ధీటుగా బదులిస్తే ఈ మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే ఆసీస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

# దుమ్మురేపిన శ్రేయస్ అయ్యర్..

టీమిండియా వన్డే వైస్_ప్టెన్ శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. ప్రాణాంతక గాయం తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ , ఎలైట్ గ్రూప్-సీలో భాగంగా జైపూర్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ ముంబై తరఫున బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహిస్తున్న అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వైట్లకు 299 పరుగుల భారీ లక్ష్యన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అతని పక్కటెముకల కింద ఉన్న ప్లీహానికి తీవ్ర గాయం కావడం, అంతర్గత రక్త స్రావం కావడంతో అయ్యర్‌ను ఐసీయూకి తరలించి చికిత్స అందించిన సంగతి తెలిసిందే. భారత ఫిజియోల అప్రమత్తతతో ప్రాణాంతక గాయం నుంచి అయ్యర్ బయటపడ్డాడు. గత మూడు నెలలుగా ఇంటికే పరిమితమైన అయ్యర్.. ఇటీవలే బెంగళూరులోని సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ)లో చేరి రిహాబిలిటేషన్ తీసుకున్నాడు. సీఓఈలో ఇప్పటికే తన తొలి 50 ఓవర్ల రిటర్న్ టు ప్లే మ్యాచ్ ఆడిన అయ్యర్.. రెండో రిటర్న్ టు ప్లే మ్యాచ్‌గా విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో రాణించడంతో అతని ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌అబశ్రీశ్రీకు శ్రేయస్ అయ్యర్‌అబశ్రీశ్రీను ఎంపిక చేసిన సెలెక్టర్లు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని పేర్కొన్నారు. తాజా ప్రదర్శనతో అయ్యర్ అంతర్జాతీయ రీఎంట్రీకి మార్గం సుగుమమైంది. తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# బీసీసీఐకి నష్టమా లేక ఐసీసీకి నష్టమా?



టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుకుంటోంది. భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ క్రిట్ బోర్డు తమ జట్టును భారత్‌కు పంపడానికి నిరాకరించింది. పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో జరగనున్నాయి. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్య దేశమైన భారత్‌లో జరగకపోతే, బీసీసీఐకి ఏదైనా నష్టం జరుగుతుందా? ముందుగా, టీ20 వరల్డ్ కప్ 2026 అనేది ఒక ఐసీసీ ఈవెంట్ అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ క్రిట్ కౌన్సిల్ నిర్వహించే ఈవెంట్‌లో టిక్కెట్లు, స్పాన్సర్‌షిప్, బ్రాడ్‌కాస్ట్ నుంచి వచ్చే ఆదాయం నేరుగా బీసీసీఐకి వెళ్లదు, అది వరల్డ్ కప్ ఆతిథ్య దేశమైనప్పటికీ. ఈవెంట్ నుంచి వచ్చే ఆదాయాన్ని ఐసీసీ బిజినెస్ కార్పొరేషన్ చూసుకుంటుంది. ఆతిథ్య బోర్డు, అంటే బీసీసీఐ పాత్ర టీ20 వరల్డ్ కప్ నిర్వహణ, కార్యకలాపాల వరకు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ 2026 ద్వారా బీసీసీఐ ఆదాయం మ్యాచ్ డే సర్వస్, స్పాన్సర్‌షిప్ నుంచి వస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల షిఫ్ట్ చేస్తే, బీసీసీఐ ఆదాయంపై పెద్దగా ప్రభావం ఉండదు. బీసీసీఐకి నష్టం జరిగినా, అది మ్యాచ్ డే-ఎకనామిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ఇప్పటికే విడుదలైనందున, ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బందితో సహా ఇతర అధికారుల బస, విమాన బుకింగ్‌లు ముందే జరుగుతాయి. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కోల్‌కతా, ముంబైలో జరగాల్సి ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు షిఫ్ట్ అయితే, అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హోటల్ బుకింగ్, విమాన ప్రయాణం వంటి ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌కు వెలుపల షిఫ్ట్ అయితే, వారితో ఆడే జట్ల ఆటగాళ్లు కూడా వేరే వేదికలకు ప్రయాణించాల్సి ఉంటుంది. దీనివల్ల కొంతవరకు ఐసీసీ ఖర్చు పెరగవచ్చు, కానీ బీసీసీఐ లేదా ఆ దేశ క్రిట్ బోర్డుకు కాదు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ గ్రూప్ జలో ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్‌తో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో ఆడనుంది.



# రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది

## నటి దీపికా పడుకొనె వెల్లడి

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయి-ంలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.. నాచే సాంగ్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. సంక్రాంతి రేసులో ప్రభాస్ ఈసారి ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు

## రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి

'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.

# టాక్సిక్‌లో రుక్మిణీ వసంత్



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి కనిపిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌ల లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు రుక్మిణి కూడా అందులో ఉన్నట్లు అధికారికమైంది. దీంతో ఇందులో నలుగురు హీరోయిన్స్ అయ్యారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## ఆదర్శ సమాఖ్యలుగా ప్రతి గ్రామం రూపుదిద్దుకోవాలి

ఏపీఎం ప్రసన్న కుమారి పిలుపు



**సూళ్లూరుపేట:** మండలంలోని ప్రతి గ్రామం ఆదర్శ సమాఖ్యలుగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో వెలుగు కార్యాలయంలో నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఆదర్శ గ్రామం, మండల సమాఖ్యలు ఏ విధంగా ఉండాలనే అంశంపై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏపీఎం ప్రసన్న కుమారి మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా వెలుగు కార్యక్రమం ద్వారా మహిళలు అనేక విజయాలు సాధించారని తెలిపారు. ఆ విజయాలను చార్టుల ద్వారా వివరించారు. అయితే ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి, ప్రతి గ్రామానికి ఒక స్పష్టమైన కల ఉండాలని అన్నారు. గమ్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించే మార్గంలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించే విధానాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదర్శ గ్రామం ఏర్పాటు కావాలంటే అనుసరించాల్సిన విధానాలు, పేదరికానికి కారణాలు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులతో విస్తృత చర్చలు జరిపారు. సభ్యులను గ్రూపులుగా విభజించి 'గ్రామం కల'లో ఉండాల్సిన అంశాలపై చర్చించి, అందరి భాగస్వామ్యంతో ప్రెజెంటేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రతి గ్రామం బృందావన గ్రామాలుగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో సీసీలు కృష్ణయ్య, ఉమశంకర్, సుధాకర్, మునెయ్య, సుదర్శన, అకౌంటెంట్ కవితతో పాటు మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## ఈ-గవర్నెన్స్‌పై శిక్షణ

డిజిటల్ పరిపాలనపై డివిజన్ స్థాయిలో అధికారులకు అవగాహన




**సూళ్లూరుపేట:** ఈ-గవర్నెన్స్ అప్లికేషన్లపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో సూళ్లూరుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో డివిజన్ స్థాయిలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం మొదటి బ్యాచ్‌గా మంగళవారం, రెండో బ్యాచ్‌గా బుధవారం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి రోజు జరిగిన శిక్షణకు సూళ్లూరుపేట, తడ, ఓజిలి మండలాల నుంచి పంచాయతీ కార్యదర్శులు, ఆరు మండలాల ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. రెండో రోజు దొరవారి సత్రం, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల నుంచి పంచాయతీ కార్యదర్శులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, సీనియర్ అసిస్టెంట్లు శిక్షణలో పాల్గొననున్నారు. డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ ఒక్కరోజు శిక్షణా కార్యక్రమానికి షెడ్యూల్ ప్రకారం ప్రతి అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.వి. మురళీకృష్ణ, జి. వసంతకుమార్, మంగానెల్లూరు పంచాయతీ కార్యదర్శి (ఎంఒటి), సూళ్లూరుపేట పంచాయతీ కార్యదర్శి జి. ప్రభాకర్ (టిఒటి), నెల్లూరు డిపిఆర్సి నుంచి ఆర్‌పీలు పి. శ్రీనివాసులు, పి. శ్రీవిద్య, ఎం. మమత పాల్గొని శిక్షణను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు ఈ-గవర్నెన్స్ కీలకంగా ఉపయోగపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ఆక్రమణల అడ్డాగా జీఎన్టీ రహదారి

అధికారుల మౌనంపై ప్రజల ఆగ్రహం



**సూళ్లూరుపేట:** పట్టణానికి ప్రధాన రవాణా మార్గమైన జి.ఎన్.టి రహదారి అక్రమ ఆక్రమణలతో నిండిపోతోందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి వెంట ఉన్న కొందరు భారీ వ్యాపారస్తులు ప్రభుత్వ స్థలాలను నిర్భయంగా ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపట్టడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమాలపై అధికారులకు పూర్తి సమాచారం ఉన్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు కనిపించకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పనిని చిన్న వ్యాపారస్తులు చేసి ఉంటే వెంటనే నోటీసులు, కూల్చివేతలు జరిగేవని, పెద్దల విషయంలో మాత్రం మౌనం పాటిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దలకో న్యాయం పేదలకో నిబంధనలు అన్నట్టుగా అధికారుల తీరు ఉందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆర్ అండ్ బీ శాఖ జేఈ చెన్నరాయుడు స్పందించి, జి.ఎన్.టి రహదారి పై అక్రమంగా ఆక్రమించిన స్థలాలకు తమ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. జి.ఎన్.టి రహదారికి ఇప్పటికే రోడ్డు మంజూరు అయ్యిందని, ఈ నెలలోనే రోడ్డు పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. రోడ్డు నిర్మాణ సమయంలో భూమి ఆక్రమణ చేసిన అన్ని స్థలాలను శాశ్వతంగా తొలగించి రహదారి నిర్మాణం చేపడతామని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు మాటలకే కాకుండా కార్యాచరణలో చూపించాలని, జి.ఎన్.టి రహదారిని పూర్తిగా ఆక్రమణల నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ఆవకాయ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట

భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

ప్రతి సెక్టార్‌కూ ప్రత్యేక అధికారుల బృందం

నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు






**విజయవాడ:** ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం జరగనుందని, ఈ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ లక్ష్మీశ.. సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులతో కలిసి ఆవకాయ్ అమరావతోత్సవానికి సంబంధించి సమన్వయ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో కార్యక్రమాల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఉత్సవాల నిర్వహణలో విశేష అనుభవమున్న టీమ్‌వర్క్స్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అవకాయ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పున్నమిఘాట్‌తో పాటు భవానీ ద్వీపంలో సినిమా, సంస్కృతి, సాహిత్యాలకు సంబంధించి వినూత్న కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని 20 సెక్టార్లకు సంబంధించి ఒక్కో సెక్టార్‌కు జిల్లా అధికారితో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీలకు చెందిన అధికారులు, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేశామని.. ఎక్కడా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖలతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని.. వేదికల వద్ద కూడా స్పాట్ రిజిస్ట్రేషన్‌కు వీలుకల్పించినట్లు తెలిపారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య వంటి కనీస సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికత సహాయంతో ఇప్పటికే దసరా ఉత్సవాలతో పాటు భవానీ దీక్షల విరమణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని.. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆవకాయ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. సీసీటీవీలు, డ్రోన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్ సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు పర్యాటకులు మధురానుభూతులను సొంతం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ భవానీ ద్వీపంలో ఉత్సవాల నిర్వహణకు తొమ్మిది బోట్లు, నాలుగు జెట్టీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ప్రణాళికాయుత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు మానవ అక్రమ రవాణా బారిన పడకూడదన్నదే లక్ష్యం

ఆడబిడ్డల భద్రతకు పూర్తి హామీ ఇచ్చేలా కట్టుదిట్టమైన నివారణ చర్యలు

మానవ అక్రమ రవాణాపై సమస్యలు రాకముందే నివారణే ప్రభుత్వ ధ్యేయం

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి



**విజయవాడ:** సమస్యలు ఉద్భవించిన తరువాత వాటికి పరిష్కారాలు వెతకడం కంటే, అవి తలెత్తకముందే కట్టుదిట్టమైన నివారణ చర్యలను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తే అనుకూల ఫలితాలు ఉంటాయని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలిపారు. స్థానిక బందరు రోడ్డు బెంజ్ సర్కిల్ సమీపంలోని జెడ్ సూట్స్ హోటల్లో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో బాలికల సంరక్షణ మరియు మానవ అక్రమ రవాణా నిరోధంపై శిక్షకులకు శిక్షణ అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏ. సూర్య కుమారి హాజరై మాట్లాడుతూ.. బాలల రక్షణ, మహిళా సాధికారత కోసం మహిళలు, గర్ల్ చైల్డ్స్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ పథకాల సమన్వయానికి ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ (ఐవీజ) ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. యువకుల కోసం 'యువ', బాలికల కోసం 'సఖి' గ్రూపులను ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది పిల్లలను గ్రూపులుగా చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, బడి బయట పిల్లలతో సహా 100 శాతం కవరేజ్ సాధించడమే లక్ష్యమని చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ, వారి గౌరవాన్ని మానవ అక్రమ రవాణా దోచుకుంటుందన్నారు. కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత తప్పుదారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లల భద్రతకు టోల్ ఫ్రీ నంబర్ 112, వన్-స్టాప్ సెంటర్స్ ద్వారా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా, ముందస్తు నివారణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, బాలల భద్రత, మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులకు కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలియజేశారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ సునీతా కృష్ణన్ మాట్లాడుతూ... ట్రాఫికింగ్ విముక్తి, నివారణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ మానవ అక్రమ రవాణా బాధితుల దయనీయ పరిస్థితిని వివరించారు. సాంకేతికతకు ప్రతి ఒక్కరూ బాధితులుగానే ఉంటున్నారని, అక్రమ రవాణాలో చిక్కుకున్న అమ్మాయిలలో 25-30 శాతం మంది హెచ్ఐవి బారిన పడుతున్నారని, వారు తీవ్ర శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం ఎంతో క్లిష్టమని, షెల్టర్ హోమ్స్ అనుభవాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడమే కాకుండా, అసలు జరగకుండా ముందస్తు నివారణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏటా సుమారు 30 లక్షల మంది అక్రమ రవాణాకు గురవుతుండగా, అందులో 45 శాతం మంది పిల్లలేనని తెలిపారు. వేశ్యావృత్తి మాత్రమే కాకుండా బాల కార్మికులు, అక్రమ దత్తతలు, అవయవ వ్యాపారం కోసం కూడా మహిళలు, పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2003లోనే దేశంలో తొలిసారిగా అక్రమ రవాణా నిరోధక పాలసీని అమలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అందుతున్న సహకారాన్ని అభినందించారు. కార్యక్రమంలో మిషన్ వాత్సల్య జాయింట్ డైరెక్టర్ ఎం. శిరీషా, మిషన్ శక్తి జాయింట్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) ఎస్. నాగ శైలజ, జాయింట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్. సునంద, అసిస్టెంట్ డైరెక్టర్ పి. లావణ్య, ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, నోడల్ ఆఫీసర్ సాయి శైలజ, ప్రజ్వల జూనియర్ డైరెక్టర్ మహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

## ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం

## స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్

## ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**విజయవాడ:** రాష్ట్ర వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం గవర్నర్ పేట నందు గల సమగ్రజలవనరుల నిర్వహణ, రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, "పర్ డ్రాప్ మోర్ క్రాప్" నుంచి "పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్" దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20-30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి, నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్, అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. పీఎంకేఎస్వై కింద హెక్టారుకు రూ. 40 వేలు వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 55 శాతం, ఇతర రైతులకు 45 శాతం సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై ఏపీఎంఐపీ ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలపై

# ప్రత్యేక దృష్టి

**విజయవాడ:** స్వర్ణాంధ్ర 2047 సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో ప్రతి శాఖకు చెందిన ప్రగతి సూచికల్లో పురోగతి కనిపిస్తోందని.. ఇదే విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలపై ప్రత్యేక దృష్టిపెట్టి సమగ్ర కార్యాచరణతో ముందడుగు వేయాలని సమన్వయ శాఖల అధికారులు, దార్శనిక ప్రణాళికల యూనిట్ల యంగ్ ప్రొఫెషనల్స్‌కు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)తో పాటు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల అమలు తీరుతెన్నులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా ఆయా నియోజకవర్గాలు అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషిచేయడం జరుగుతోందన్నారు. గౌరవ శాసనసభ్యుల భాగస్వామ్యంతో ఈ యూనిట్లు క్రియాశీలంగా వ్యవహరిస్తూ ప్రగతిని పరుగులు పెట్టించాలన్నారు. ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి.. యూనిట్ల పరితీరును సమీక్షించుకుంటూ ముందడుగు వేయాలన్నారు. సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించి 563 కీలక ప్రగతి సూచికల్లో సూచికలు వారీగా మండలాల వారీగా స్కోర్లు, గ్రేడ్లపై సమీక్షించారు. కొన్ని శాఖలు కొన్ని సూచికల్లో ఇంకా బీ, సీ గ్రేడ్లలో ఉన్నాయని.. పటిష్ట ప్రణాళికతో సమన్వయంతో ఇవి ఏ, ఏ ప్లస్ గ్రేడ్ కు చేరేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో సీపీవో వై శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

## ప్రత్యేక డిమాండ్ల సాధనకు కృషి చేస్తాం

## ఎన్‌జీజీవో నేతలు విద్యాసాగర్, బీవీ రమణ

**విజయవాడ:** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ఏపీ ఎన్‌జీజీవో సంఘం అడుగులు వేస్తోందని, మహిళలకు సంబంధించిన ప్రత్యేక డిమాండ్ల సాధనకు కృషిచేస్తామని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంగళవారం ఛైర్‌పర్సన్ నిర్మల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని.. ప్రభుత్వ కార్యాలయాల్లో లక్ష్యాల సాధనకు అంకితభావంతో పనిచేస్తూ శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేయడంలో అధికారులకు మహిళా ఉద్యోగులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఒకవైపు గృహిణిగా మరోవైపు ఉద్యోగినిగా ద్విపాత్రాభినయాన్ని సమన్వయం చేసుకుంటూ అలుపెరగని సేవలందిస్తున్న మహిళా ఉద్యోగుల సంక్షేమం సంఘ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రభుత్వం మహిళా ఉద్యోగుల హక్కుల పట్ల ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని ఇందుకు ఇటీవల మహిళా ఉద్యోగులకు సంబంధించి చైల్డ్ కేర్ లీవ్ వినియోగంలో పరిమితుల ఎత్తివేయడం వల్ల సుమారు రెండు లక్షల మందికి పైగా మహిళా ఉద్యోగులు ప్రయోజనం పొందగలిగారని.. దీనికి ఏపీ ఎన్‌జీజీవో కృషి ఫలితమేన్నారు. కార్యాలయాల్లో ప్రత్యేక వసతులు, ఆరోగ్య సేవలు, మహిళా ఉద్యోగుల క్షేమం, సంక్షేమం పట్ల సంఘం ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందని పేర్కొన్నారు. ప్రతి శాఖలో మహిళా రక్షణ సెల్స్ ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగినుల భద్రతపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కన్వీనర్ మాధవి, కోకన్వీనర్ లలితాంబ, కోశాధికారి శివలీల, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి.జానకి, ఏఐఎస్‌జీఈఎఫ్ ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ యం.రాజ్యలక్ష్మి, ఎన్ఈసీ మెంబర్ శాంతిశ్రీ, రాష్ట్ర మహిళా విభాగ కోశాధికారి శివలీల, కో-కన్వీనర్ వి.వి.లలితాంబ, కో-చైర్ పర్సన్ కె.గౌరి, వైస్ చైర్ పర్సన్లు కె.నాగలలిత, పి.స్వర్ణలత, వై.పద్మజ, వి.జయలక్ష్మి, జి.హైమావతి పాల్గొన్నారు. అలాగే జాయింట్ కన్వీనర్లు పి.సురేఖ, టి.కుసుమకుమారి, సి.హెచ్. నాగమల్లేశ్వరి, జి.సుబ్బలక్ష్మి, ఎస్.దివ్య, ఎల్.అర్చన పాల్గొన్నారు.



## చిరు కాలికి సర్జరీ అంటూ పుకార్లు

### అలాంటిదేమీ లేదని సంకేతం ఇచ్చిన నిర్మాతలు

**హైదరాబాద్:** అగ్ర కథానాయకుడు చిరంజీవికి శస్త్ర చికిత్స జరిగిందంటూ వస్తున్న వార్తలపై 'మన శంకరవర ప్రసాద్‌గారు' నిర్మాతలు సుస్మిత, సాహు గారపాటి మాట్లాడారు. 'దీనిపై ఎలా మాట్లాడాలో తెలియదు. ప్రస్తుతానికి ఎలాంటి కామెంట్ చేయను' అంటూ సుస్మిత సమాధానం దాటవేశారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాతలిద్దరూ విలేకరులతో ముచ్చటించారు. బుధవారం జరిగే ప్రీరిలీజ్ ఈవెంట్‌తో పాటు, సినిమా ప్రమోషన్స్, ఇంటర్వ్యూలకు చిరంజీవి, వెంకటేశ్ ఇద్దరూ హాజరవుతారని వెల్లడించారు. చిరంజీవికి ఇటీవల సర్జరీ జరిగిందట నిజమేనా? అని అడగ్గా, సుస్మిత పైవిధంగా స్పందించారు. 'చిరంజీవి గారు పోస్ట్ ప్రొడక్షన్ పనిలో బిజీగా ఉన్నారు. ఓవర్సీస్ అభిమానులతో వీడియో కాల్స్ కూడా మాట్లాడుతు న్నారు. ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు వస్తారు. గతంతో పోలిస్తే ఆయన ఫిట్‌నెస్ పెంచారు. అందుకే స్క్రీన్‌పై స్పెషల్ లుక్‌లో కనిపిస్తున్నారు. షూటింగ్ ఉంటే ఆ మూడ్‌లోనే ఉంటారు. ఆయనలో కొత్త ఉత్సాహాన్ని ఈ సినిమాలో చూస్తారు'అని అన్నారు. చిరంజీవి ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తారని, అవుట్‌డోర్ షూటింగ్ జరిగే సమయంలోనూ రెండు పూటల జిమ్ చేసేవారని మరో నిర్మాత సాహు గారపాటి అన్నారు. ఈ మూవీకి సీక్వెల్ చేసే ఆలోచనలేవీ లేవని స్పష్టం చేశారు. చిరంజీవికి ఇటీవల ఓ చిన్న సర్జరీ జరిగినట్లు వార్తలు వచ్చాయి.

## ఉద్యోగుల హక్కుల పరిరక్షణకే

# ప్రథమ ప్రాధాన్యత



### ఏపీ ఎన్‌జీజీవో సంఘానికి క్యాపిటల్ సిటీ కార్యవర్గమే బలం

### 8 నెలల కాలంలో రూ. 13 వేల కోట్ల ప్రయోజనాలు సాధించాం

### ఇదే స్ఫూర్తితో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల శ్రేయస్సుకు కృషిచేస్తాం

### ఏపీ ఎన్‌జీజీవో క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక - ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్

**విజయవాడ:** ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ వేసే ప్రతి అడుగూ ఉద్యోగుల సంక్షేమం వైపేనని.. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఎప్పుడూ ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, సంఘానికి క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గం బలమని, ఉద్యోగుల డిమాండ్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి త్వరలో సానుకూల నిర్ణయాలు వెలువడతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల (హెచ్‌వోడీ) ఉద్యోగులతో కూడిన క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గ ఎన్నికలు సోమవారం విజయవాడ లోని ఏపీ ఎన్‌జీవో హోమ్‌లో నిర్వహించారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డీవీ రమణల నాయకత్వంలో క్యాపిటల్ సిటీ యూనిట్‌కు నామినేషన్ దాఖలు చేసేందుకు ఉద్యోగుల భారీ ర్యాలీతో అలంకార్ కూడలి నుంచి ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారి పి.రమేష్‌కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ ఎన్‌జీజీవో సంఘంలో తాలూకా, జిల్లా కార్యవర్గాల ఎన్నికలు అత్యంత కోలాహలంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక యూనిట్ల ఎన్నికలు పూర్తయ్యాయని.. త్వరలో రాష్ట్ర సంఘానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాబోతుందన్నారు. ఉద్యోగుల సంక్షేమం ధ్యేయంగా సేవలందిస్తున్న ఏపీ ఎన్‌జీజీవో సంఘం 75 ఏళ్ల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎన్నో ప్రయోజనాలను ఉద్యోగులు పొందగలిగే అవకాశం కలిగిందన్నారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ వేసే ప్రతి అడుగూ ఉద్యోగుల సంక్షేమం వైపేనని.. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఎప్పుడూ ముందుంటుందని విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎనిమిది నెలల కాలంలో సుమారు రూ. 13 వేల కోట్ల మేర ప్రయోజనాలు సాధించగలిగామని.. వివిధ ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు 9, 10 షెడ్యూల్ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణను 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలన్న ఎన్‌జీజీవో సంఘ డిమాండ్‌కు ఫలితంగానే నేడు ప్రభుత్వం మంత్రుల బృందాన్ని ఏర్పాటుచేసిందని.. త్వరలో వయో పరిమితి పెంచుతూ ఉత్తర్వులు వెలువడే అవకాశముందన్నారు. వీటితో పాటు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, ఐఆర్ ప్రకటన, పెండింగ్ డీఏల మంజూరు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత వంటి డిమాండ్ల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ అసోసియేషన్‌లో క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. సంఘం ద్వారా ఇప్పటికే వివిధ డిమాండ్లకు సంబంధించి అనుకూల ఫలితాలు సాధించామని.. మిగిలిన డిమాండ్ల సాధనకు సంఘం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వాతావరణంలో కార్యవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, సంఘ ఐక్యతే విజయాలకు దగ్గర చేస్తుందని పేర్కొన్నారు.

### క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గం

ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ క్యాపిటల్ సిటీ యూనిట్‌కు జరిగిన ఎన్నికల్లో19 పోస్టులకుగాను 18 పోస్టులకు ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడం జరిగిందని... అధ్యక్షునిగా సీహెచ్ నాగభూషణం (పరిశ్రమల శాఖ), , సహాధ్యక్షుడిగా వై.మురళీమోహన్ (ఆర్‌డబ్ల్యూఎస్), కార్యదర్శిగా జి.కిశోర్‌బాబు (ఎక్సైజ్), కోశాధికారిగా టి.మహేష్ కుమార్ (పాఠశాల విద్యా శాఖ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా సీహెచ్ సుధీర్ (స్టేట్ ఆడిట్), ఉపాధ్యక్షులుగా బి.అశోక్‌బాబు (వర్క్స్ అండ్ అకౌంట్స్), ఎం.సరస్వతి (ఇరిగేషన్), ఆర్.శివారెడ్డి (అగ్రికల్చర్), టి.మునికేశవులు (ఆర్ అండ్ బీ), ఎల్.రజనీష్‌బాబు (స్టాటిస్టిక్స్), మహిళా ఉపాధ్యక్షురాలిగా వీవీ లలితాంబ (సర్వే అండ్ సెటిల్‌మెంట్), సంయుక్త కార్యదర్శులుగా ఆర్.శ్రీనివాసరావు (సీటీవో), టి.రామకృష్ణ (ట్రెజరీ), డి.దాసు (ఇరిగేషన్), అర్జా నాగరాజు (ఏహెచ్ అకౌంట్స్), ఎం.మాధవీ లత (ఏపీపీఎస్సీ), కె.శ్రీనివాసు (లేబర్ డిపార్టుమెంట్), మహిళా సంయుక్త కార్యదర్శులుగా వై.సులోచన (ఎస్ఎస్‌సీ బోర్డు)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని.. ఒక ఉపాధ్యక్షుని పోస్టుకు ఎవరూ నామినేషన్ వేయలేదని ఎన్నికల అధికారి పి.రమేష్ వెల్లడించారు. సహాయ ఎన్నికల అధికారిగా బి.సతీష్ కుమార్, పర్యవేక్షకులుగా షేక్ నాగూర్ షరీఫ్‌లు వ్యవహరించారు.